ప్రజాశక్తి
గురువారం 05 సెప్టెంబర్ 2024 5
కర్నూలు



కాలువలపై నిర్మాణాలు

- రోడ్లపై మురుగు నీరు
- కాలువలపై చెత్తాచెదారం

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో మురుగు కాలువలపై నిర్మాణాలు చేపట్టడంతో కాలువలు శుభ్రం చేసేందుకు వీలు లేకుండా చెత్తాచెదారం, క్యారీ బ్యాగులు, వ్యర్థ పదార్థాలు అన్ని చేరి మురుగునీరు ప్రవహించకుండా అడ్డుపడింది. మురుగునీరు రోడ్లపైకి ఎక్కి ప్రవహిస్తుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్నూలు నగరంలోని 52 వార్డులలో ప్రధానంగా పాతబస్తీ, ఇందిరా గాంధీ నగర్, లక్ష్మీ నగర్ ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా కనిపిస్తుంది. ఈ సమస్యకు పరిష్కారం నగరపాలక సంస్థ అధికారులు వెతకకుండా పైపైన పనులు చేసుకుంటూ పోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేసి కూర్చుంటున్నాయి. మురుగు కాలువలపై ర్యాంపులు, అరుగులు, లెట్రిన్‌లు, బాత్రూంలు అప్‌స్టెయిర్‌లకు మెట్లు నిర్మించుకోవడం వల్ల ఇలాంటి సమస్య నెలకొంటుంది. పారిశుధ్య కార్మికులు కనీసం కాలువల్లో చెత్తాచెదారం తొలగించడానికి కూడా వీలు లేకుండా నిర్మాణాలు చేపట్టినా పట్టణంలోని సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం వారు కానీఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. దీంతో రోడ్లపై మురుగునీరు ప్రవహించి దోమలు పెరిగి దోమ కాటుతో మలేరియా, డెంగ్యూ ,చికెన్ గునియా, టైఫాయిడ్ లాంటి విషజ్వరాలతో ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఒకపక్క ప్రభుత్వ విధానాలతో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నా పట్టించుకోవడం లేదు. పేద ప్రజలు సంపాదించిన సంపాదన తినడానికి కూడా సరిపోకపోగా, ప్రజలు అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రులకు పోయి వైద్యం చేయించుకోవడాని వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరప్రజలపై పన్నులు వేసి వసూలు చేసే దానిపై ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు చూపడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా సంఘాల నాయకులు సమస్యలు ఉన్నచోట పర్యటించి ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినప్పుడు మాత్రమే తాత్కాలికంగా పనులు చేస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి నగరంలో మురుగు కాలువల పైన నిర్మించిన నిర్మాణాలన్నీ పట్టణ ప్రణాళిక విభాగం వారు తొలగించాలి. మురుగు కాలువలు మీద నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడైతే మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందో ఆ ప్రాంతంలో నివసించే ప్రజల ఇండ్ల యజమానులపై జరిమానాలు విధిస్తూ అందుకు బాధ్యులను చేసి తొలగించేందుకు అయ్యే ఖర్చును కూడా వారి నుండి వసూలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎవరు ఎలా ఉంటే ఏమి తాను బాగుంటే చాలు అనే భావనను విడనాడి ప్రజల్లో తమ ఇండ్లపరిధిలో ఎవరికివారు అవగాహనతో మురుగు కాలువల్లో నీరు ప్రవహించే విధంగా కాలువల్లో చెత్తాచెదారం ,ప్లాస్టిక్ కవర్లు వేయకుండా ఉండాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.



ఇందిరా గాంధీ నగర్‌లో సుందరయ్య భవన్ వద్ద మురికి కాలువ పరిస్థితి



లక్ష్మీ నగర్‌లో రోడ్లపై నిలిచిన మురుగునీరు

ప్రజలకు అవగాహన కల్పిస్తాం

- పివి.రామలింగేశ్వర్, కమిషనర్



కాలువలపై నిర్మాణాలు చేపట్టకుండా అవగాహన కల్పిస్తాం. అప్పటికీ స్పందన రాకుంటే చర్యలు తీసుకుంటాం. నగరంలో లక్ష్మీనగర్, ఇందిరాగాంధీ నగర్, తోపాటు ఎక్కడ సమస్య తీవ్రంగా ఉందో పరిశీలించి ఆ ప్రాంతాలలో మురుగు కాలువల్లో నీరు సాఫీగా పోయేవిధంగా చర్యలు తీసుకుంటాం. ప్రజలు కాల్వలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు వేయకుండా అవగాహన కల్పించి, మరుగు కాలువలపై నిర్మించిన నిర్మాణాలను తొలగించేందుకు కూడా చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతాం.

డెంగీ జ్వరాలతో ఆసుపత్రి పాలవుతున్నారు

- ఉమాదేవి, లక్ష్మీ నగర్



లక్ష్మీ నగర్‌లో కాలువలు, రోడ్లు లెవెలింగ్ లేకపోవడంతో చిన్నపాటి వర్షం పడినా వర్షపు నీరు కాలువలలోకి పోకుండా రోడ్లపై నిలుస్తుంది. అలాగే కాలువలు నిండి రోడ్లపై చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ జ్వరాలు వచ్చి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. మా ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

గురువే దిక్సూచి...

- సమాజంలో వారిదే కీలక పాత్ర - నేడు ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.. జీవితానికి దిక్సూచి.. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాతి స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు...


దేవుడు, గురువు పక్క పక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తా అన్నారు మహానుభావుడు కబీర్ దాస్. ఎందుకంటే.. ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే కాబట్టి అని వివరించారు. సమాజంలో గురువుకు ఉన్న స్థానం అంత గొప్పది. 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం. అంటే మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్న మాట. అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది.

నేపథ్యం..

భారత రత్న, భారతదేశ తొలి ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఆయన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5న మద్రాసుకు ఈశాన్యంగా 64 కిలో మీటర్ల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగుదంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. వీరాస్వామి ఒక జమిందారీలో తహశీల్దార్. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యం, విద్యాభ్యాసం ఎక్కువగా తిరుత్తణి, తిరుపతిలోనే గడిచాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీల్లో చదివి ఎంఎ పట్టా పొందారు. 1906లో 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్లు, ఒక కుమారుడు కలిగారు.

ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 5న నిర్వహిస్తారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని 1994వ సంవత్సరం నుండి అక్టోబరు 5 నుండి జరుపుతున్నారు. అంతర్జాతీయ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 1966 సెప్టెంబర్ 21 నుండి 15 రోజుల పాటు పారిస్‌లో ఉపాధ్యాయుల పరిస్థితిపై ప్రత్యేకంగా అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అనేక దేశాలు, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ, వివిధ ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఉపాధ్యాయుల హోదా పెంచడానికి, వారి హక్కులు, బాధ్యతలకు సంబంధించి కొన్ని నిర్దిష్ట సిఫారసులతో సమగ్రమైన పత్రాన్ని ఆమోదించింది. 'స్టేటస్ ఆఫ్ ది టీచర్స్' పత్రాన్ని ఆమోదించిన అక్టోబరు 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి, సదరు సిఫార్సుల అమలును ప్రతిఏటా సమీక్షించాలని నిర్ణయించింది.



ఉత్తమ ఉపాధ్యాయులుగా 23 మంది ఎంపిక

- అవార్డులను అందజేయనున్న మంత్రి టి జి.భరత్, కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లాలో 23 మంది ఉపాధ్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యాశాఖ అధికారులు గుర్తించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులకు గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో నిర్వహించే గురుపూజోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి టిజి. భరత్ తో పాటు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయనున్నారు.

జిల్లాలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు

1.ఎం.నరసింహారెడ్డి, 2.వై.వెంకటసుబ్బయ్య, 3.ఎస్.వెంకోబా 4. ఎన్. రాజా సతీష్, 5. సి నరసింహులు, 6. టి శ్రీనివాసులు, 7. కే మంజులమ్మ, 8. కే ఎం మారన్ బి, 9 తాటి ఎల్లప్ప, 10. కేయం బసమ్మ, 11. ఏ ఎం సుధాకర్, 12. వై సిద్ద లింగ13. సయ్యద్ అక్తరున్నిసా, 14.బి శ్రీనివాస్ రెడ్డి, 15. పుష్పావతమ్మ, 16. పి ఈశ్వరప్ప, 17. మహమ్మద్ రఫీక్, 18. బి కిరణ్ కుమార్, 19. ఏ వేణుగోపాల్ శర్మ, 20.జె. నాగేశ్వరయ్య, 21.బి. విక్టోరమ్మ, 22. కె విజయ కుమారి, 23. జి వెంకటరమణ.

మెడికల్ కాలేజీల నిర్మాణం ఆపాలని ఇచ్చిన మెమోను ఉపసంహరించుకోవాలి

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆదోని , పెనుగొండలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని తక్షణమే ఆపాలని ప్రభుత్వం ఆగస్టు 30న ఇచ్చిన మెమోను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చినందుకు ప్రజలందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కానీ ఆ ఆనందం ప్రజలకు ఎంతోకాలం నిలువ లేదనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన తెలిపారు. మా ప్రాంతంలో మెడికల్ కాలేజీ వచ్చింది ఎలాగైనా డాక్టర్లు అవుతామని ఎంతో కష్టపడి నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన మెమో నిరాశపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆగిపోయిన పనులు త్వరగా పూర్తి అవుతాయని ఆశించిన ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన జీవో నిరాశపరిచిందన్నారు. నీట్ పరీక్షలో తమకు మంచిర్యాంకులు వస్తే తామున్నచోటనే డాక్టర్ చదువును చదవచ్చని చాలామంది విద్యార్థులు ఆశ పెట్టుకున్నారని వారి ఆశలన్నీ అడియాశలవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల తక్షణమే ఆపాలని ఇచ్చిన మెమోను వెంటనే ఉపశమహరించుకోవాలని, ఆగిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు.

విద్యుత్ బిల్లును ఆదా చేసుకోండి

- జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద గృహ వినియోగ దారులకు సబ్సిడీతో సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా విద్యుత్ బిల్లును ఆదా చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ప్రధానమంత్రి సూర్యకర్ యోజన పథకం అమలుపై సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు వంద చదరపు అడుగుల స్థలం అవసరం అవుతుందన్నారు. ఈ యూనిట్ ద్వారా నెలకు 120 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఇందు కోసం రూ.60 నుండి 70 వేల వరకు ఖర్చు అవుతుందని, ఇందులో సెంట్రల్ ఫైనాన్స్ అసిస్టెన్స్ కింద రూ.30 వేల సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. వెయ్యి రూపాయలు బిల్లు వచ్చే వారికి సోలార్ ఏర్పాటు తర్వాత కేవలం రూ.338 బిల్లు మాత్రమే వస్తుందన్నారు. మోడల్ సోలార్ గ్రామాల ఏర్పాటుకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వెల్దుర్తి, ఉల్చాల, పంచలింగాల, గార్గేయపురం, పర్ల, సి.బెళగల్ మండలాలను మోడల్ సోలార్ గ్రామాలుగా ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో నెడ్ క్యాప్ డెవలప్మెంట్ అధికారి వీరేంద్రబాబు, విద్యుత్ శాఖ ఎస్ఇ ఉమాపతి, ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎల్‌డిఎం రామచంద్రరావు, డిపిఒ నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాష



-దెబ్బతిన్న పంటలను కలెక్టరుకు చూపుతున్న అధికారులు

పంటలను పరిశీలించిన కలెక్టర్

-దెబ్బతిన్న పంటల నివేదిక ఇవ్వాలని ఆదేశం

-ఈ క్రాప్ బుకింగ్ త్వరితగతిన పూర్తి చేయండి

ప్రజాశక్తి-పత్తికొండ : వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టం అంచనా వేసి వాస్తవ నివేదికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఆముదం, సజ్జ, కంది, టమోట పంట పొలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడారు..ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారు? ఎకరా సాగుకు ఎంత ఖర్చు పెట్టారు? దిగుబడి ఎంత వచ్చింది? మార్కెటింగ్ తదితర వివరాలను కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి నివేదికను ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ రైతులకు వివరించారు. పెండింగ్లో ఉన్న ఈ క్రాప్ బుకింగ్ త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్న దిగువ ప్రాంతాల్లో వెంటనే ఎన్ఆర్ఇజిఎస్ కింద డీసిల్టేషన్ పనులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని డ్వామా ఎపిడిని కలెక్టర్ ఆదేశించారు..పంటలకు యూరియా, ట్రిపుల్19 స్ప్రే చేయించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, డిపిఒ నాగరాజు నాయుడు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మోహన్, అగ్రికల్చర్ అధికారి పవన్, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న నివాసితుల కుటుంబాలకు ఆర్థిక సాయం

అకాల వర్షాల కారణంగా తుగ్గలి మండలం, పగిడిరాయి గ్రామంలో ఇళ్లు దెబ్బతిన్న ముగ్గురు నివాసితుల కుటుంబానికి రూ.4వేలు చొప్పున జిల్లా కలెక్టర్ నివాసితులకు పంపిణీ చేశారు. అదే విధంగా బియ్యం, చక్కెర తదితర నిత్యావసర సరుకులు కూడా వారికి అందజేశారా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

పత్తి తెగుళ్ల నివారణకు జిల్లా అధికారుల పరిశీలన

ప్రజాశక్తి- సి బెళగల్

పత్తి తెగుళ్ల నివారణకు జిల్లా వ్యవసాయ అధికారులు ఆత్మ పిడి శ్రీలత, ఆత్మ ఎఒ మధుమతి, ఎడిఎలు గిరీష్, వెంకటేశ్వర్లు, దస్తగిరి రెడ్డి, శశిధర్ రెడ్డిలు మండల ఎఒ మల్లేష్ కుమార్ అధ్యక్షతన బుధవారం పరిశీలన చేశారు. మాస్ ట్రాపింగ్ పద్ధతిలో ఎకరం పత్తి పంటలో 20 అమర్చుకోవాలని గులాబీ రంగు నివారించవచన్నారు. అలాగే వేపనూనె, వేప కాషాయం పిచికారీ ఉపశమనం ఇస్తుందని,ఆయా పంటలకు పొలం గట్ల వెంట జొన్న, సజ్జ పంటలు ప్రయోజనాలిస్తాయని పేర్కొన్నారు. సిబ్బంది,శశికాంత్, మారెప్ప, ఎంపిఇఒ వెంకటేస్వర్లు, రైతులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

-అర్థంకాని సబ్జెట్‌కు ప్రత్యేక ట్యూటర్

-హాస్టల్ విద్యార్థులతో కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-పత్తికొండ

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులకు సూచించారు. బుధవారం తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో అన్ని తరగతుల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, షూస్, బెల్ట్‌లు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో అందజేస్తున్న భోజన సదుపాయాలపై మనోజ్ అనే విద్యార్థిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. తక్కువ మార్కులు వస్తున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ దగ్గరకు తీసుకొని ఏసబ్జెక్టు కష్టంగా అనిపిస్తుందని ప్రశ్నించారు. మ్యాథ్స్ సబ్జెక్టు కష్టంగా ఉందని విద్యార్థులు తెలుపగా, ఒక మ్యాథ్స్ ట్యూటర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని పత్తికొండ ఆర్‌డిఓను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా అన్ని వసతి గృహాల్లో తక్కువ శాతం పురోగతి ఉన్న విద్యార్థులను ఎంపిక చేసి పాఠశాలలో బాగా చెప్పే ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిచే పాఠాలు వర్చువల్, నేరుగా వసతి గృహానికి వచ్చి అయిన వారితో బోధించేలా చర్యలు తీసుకోవాలని పత్తికొండ ఆర్డీఓను కలెక్టర్ అదేశించారు. వసతి గృహంలోని విద్యార్థులు చాలా క్రమశిక్షణతో ఉండడంతో పాటు, చాలా పరిశుభ్రంగా ఉందని, ఇందులో కొన్ని మరమ్మతులు ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి మంచి మార్కులు సాధించాలని, చదువును నిర్లక్ష్యం చేయకూడదని ఎటువంటి సందేహాలు ఉన్న నేరుగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకువాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అంతకుముందు స్కౌట్స్ గౌరవ వందనంతో జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం వసతి గృహంలోని గదులను కలెక్టర్ పరిశీలించి సీలింగ్ తదితర పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్టోర్ రూమ్, వంట గదిని పరిశీలించి విద్యార్థులకు అందజేసే వంటల రుచిని కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్‌డిఒ నీలపు రామలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగలక్ష్మి దేవి, పత్తికొండ సాంఘిక సంక్షేమం అధికారిబాబు, డిపిఒ నాగరాజు నాయుడు, జొన్నగిరి సాంఘిక సంక్షేమ వార్డెన్ రమేష్ జొన్నగిరి గ్రామ సర్పంచి ఓబులేసు, ఎంపిపి ఎర్రనాగప్ప పాల్గొన్నారు.



జొన్నగిరి బాలుర వసతిగృహంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

నీటి ప్రాజెక్టులన్నీ నింపండి

-నీటిని ఎక్కడావృధాగా పోనివ్వకండి-జడ్‌పి చైర్మన్ పాపిరెడ్డి సూచన

-సమస్యలపై ఎమ్మెల్యేలు, జడ్‌పిటిసిల చర్చ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్: అధికవర్షాలతో వస్తున్న వరదనీటిని వృధా చేయకుండా అన్ని ప్రాజెక్టులను నింపాలని, తాగు ,సాగు నీటి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎరబోతుల పాపిరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా పరిషత్‌స్థాయి సంఘ సమావేశం చైర్మన్ పాపిరెడ్డి అధ్యక్షతన సిఇఒ నాసర రెడ్డి సమక్షంలో మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. నీటి పారుదల అధికారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ శ్రీశైలం లో 835కు నీరు రాగానే హంద్రీనీవా 40 టిఎంసి నీటిని వాడుకోవచ్చని, 885 లెవల్ కు నీరు వచ్చేదాకా హంద్రీనీవాకు ఎందుకు నీటిని వదులుకోలేదన్నారు. కొలిమిగుండ్ల నందీపాడు దగ్గర పవర్ గ్రీడ్‌వర్క్ జరుగుతుందని అక్కడ ఇతర రాష్ట్రాల వారు 600 నుండి 700 మంది కార్మికులు పని చేస్తున్నారని, అక్కడ జరుగుతున్న పనులు నిలిపి అక్కడ ఉండే జేసిబి, ఇటాచి, టిప్పర్లు అన్ని రవాణా శాఖ అధికారులు కొందరి ప్రోద్బలంతో పట్టుకొచ్చి కేసులు రాశారన్నారు. రెండు వారాలుగా వారు వేసిన ఫైన్ కట్టి వాహనాలు తీసుకెళ్తామని తిరుగుతున్నా ఎందుకు స్పందించరని రవాణా శాఖ అధికారులను ప్రశ్నించారు. అధికారులు స్పందించి రెండురోజుల్లో ఫైన్‌కట్టించి వదులుతామన్నారు.

ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కేతవరం నుండి గార్గేయపురం ,కల్లూరు మండలం పందిర్లపల్లె, గ్రామాలకు అధ్వానంగా రోడ్లు ఉన్నాయని, వెంటనే వాటిని వేయాలని పంచాయతీ రాజ్ అధికారులకు సూచించారు. పాణ్యం మండలం కందినాయునిపల్లెకు తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వదిలి ప్రజలకు సమస్యలు లేకుండా అందుబాటులో ఉండాలని, సమస్య వచ్చినప్పుడు ఏ ఒక్కరూ స్పందించడం లేదని, విద్యుత్ సమస్యలు లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో ఎమర్జెన్సీలో బెడ్లు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయాలని కోరారు. సి బెళగల్‌లో బాలికల హాస్టల్‌లో మరుగుదొడ్లకు డోర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు స్పందించి నాడునేడు పనులకింద చేస్తామన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గుత్తా జయసూర్య మాట్లాడుతూ రైతులకు ఇస్తున్న విత్తనాన్ని నాణ్యతగా ఇవ్వాలన్నారు. అధికారులు స్పందించి అలాంటి చర్యలను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జడ్‌పిటిసిలు వారివారి ప్రాంతాల్లోని సమస్యలను వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరుచరిత , వేదికపై చైర్మన్

వరద బాధితులకు చేయూతనివ్వండి

జిల్లా జాయింట్ కలెక్టర్ బి నవ్య

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్ : వరదల వల్ల నష్టపోయిన బాధితులకు అండగా నిలిచేందుకు చేయూతనివ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య ఉద్యోగ సంఘాల నాయకులను కోరారు. బుధవారం జాయింట్ కలెక్టర్ బి నవ్య ఉద్యోగ సంఘాల జెఎసి నేతలతో సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వరదముంపులో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా వరదరావడం వల్ల అనేకమంది నిరాశ్రయులు అయ్యారన్నారు. ఇప్పటికే అనేక జిల్లాల నుండి వరద బాధితులను ఆదుకునేందుకు ఆహారం మంచినీటి ప్యాకెట్లు లాంటి వాటిని అందజేస్తున్నారన్నారు. ఎపిఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంగల్ రెడ్డి , యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి, ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు గోకారి ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రంగన్న నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే తమ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జెఎసి ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయర్థం విరాళం ప్రకటించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అవసరమైతే తమవంతుగా కూడా విరాళం అందించేందుకు ముందుకు వస్తామన్నారు. ఈ సమావేశంలో ఎపిఎన్‌జిఒ సంఘం నగర అధ్యక్షుడు కాశన్న, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలి

-రోగాలు రాకుండా తగిన చర్యలు అసరం- టిజి వెంకటేష్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : విజయవాడ నగరంలో వరదలు వచ్చిన ఏరియాలో పారిశుధ్య పనులను ముమ్మరం చేయాలని , భవిష్యత్తులో వరదలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు సూచించారు. బుధవారం కర్నూలు నగరంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి, విట్టె రమేష్ నగరూరు రాఘవేంద్ర, వినుషా రెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం టిజి వెంకటేష్ మాట్లాడుతూ విజయవాడ నగరం వరదలతో అతలాకుతలమవుతుందిని దీని నుంచి ప్రజలను రక్షించడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు. వరద ముంపు ప్రాంతంలో ఎటువంటి విష జ్వరాలు, అంట రోగాలు రాకుండా సత్వర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో వరద ప్రాంతాల్లో పనిచేసిన అధికారులను వారి అనుభవాలను సేవలను వినియోగించుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పారిశుధ్య కార్మికులను ముంపు ప్రాంతాలకు తరలించి పారిశుధ్య లోపం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

సి బెళగల్ గురుకులంలో మొక్కలు నాటిన డిసిఒ



ప్రజాశక్తి-సి బెళగల్: మండలంలోని గురుకులంలో డిసిఒ శ్రీదేవి బుధవారం మొక్కలు నాటించారు. ఇందులో ప్రిన్సిపాల్ బలరాముడు, ఉపాధి ఎపిఒలక్ష్మణ్, ఇసి పృధ్వి, టిఎలు, ఎఫ్ఏలు పాల్గొని కొబ్బరి, మునగ వంటి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. సంరక్షించుటలో మెలకువలు పాటించాలని డిఇఒ అన్నారు.


పోలీసు బందోబస్తు మధ్య నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్ వేలం

బిల్లేకల్‌లో హోరాహోరీగా మార్కెట్ వేలం

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని బిల్లేకలు పంచాయతీ ఆవరణలో దినసరి టమోటా, కూరగాయల మార్కెట్ వేలం హోరాహోరీగా సాగింది. బుధవారం ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి రామ్మూర్తి ఆధ్వర్యంలో మార్కెట్ వేలం పాట నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్న అధ్యక్షతన వేలం పాట ప్రారంభించారు. ఈ వేలం పాటలో ఇద్దరు పాటదారులు పాల్గొన్నారు. రసవత్తరంగా జరిగిన వేలం పాటలో బాట వీరేష్ రూ.60.86 లక్షలకు పాట దక్కించుకున్నారు. గతేడాది కంటే ఈఏడాది రూ.13,04,750 పంచాయతీకి ఆదాయం తగ్గిందన్నారు. ఇందులో 25 శాతం అంటే రూ.15,21,500 గ్రామాభివృద్ధికి తీసివేసినట్లు ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి రామ్మూర్తి తెలిపారు. మిగిలిన రూ.45,46,500 పంచాయతీకి జమ చేయాలని చెప్పారు. డిఎల్‌పిఒ కార్యాలయం నుంచి రవికుమార్ హాజరయ్యారు. పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య ఆదేశాల మేరకు ఆస్పరి సిఐ మస్తాన్‌వలీ, దేవనకొండ, ఆలూరు సిఐలు, ఐదుగురు ఎస్‌ఐలు, 20 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, టిడిపి మాజీ ఎంపిపి వెంకటేష్, గ్రామ పెద్దలు హనుమంతు రెడ్డి, నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - కౌతాళం


పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

పట్టణంలోని ప్రతిభ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉపాధ్యాయులకు పాఠశాల సెక్రటరీ మైనుద్దీన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు పిల్లల పట్ల చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయుల మానసికోల్లాసం కోసం పోటీలు నిర్వహించి ఉల్లాసాన్ని, ఆనందాన్ని అందించగలమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎనలేని కృషి చేస్తారని తెలిపారు. తల్లిదండ్రుల సహకారం ఎంతైనా ఉండాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు నాణ్యమైన భోజనమందించాలి'


మాట్లాడుతున్న ఎంఇఒ -2 నీలకంఠ

ప్రజాశక్తి - గోనెగండ్ల

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఇఒ-2 నీలకంఠ తెలిపారు. బుధవారం గోనెగండ్లలోని విద్యా వనరుల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వంట ఏజెన్సీ నిర్వాహకులను శిక్షణకు పంపనున్నామని తెలిపారు. వారు మిగతా వారికి శిక్షణ ఇచ్చి విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను గౌరవిద్దాం

- లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ గోపీనాథ్

ప్రజాశక్తి - ఆదోని


మాట్లాడుతున్న డాక్టర్ గోపీనాథ్

ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపీనాథ్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని ఎస్‌కెడి కాలనీలో సాయి భారతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యత, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గురించి విద్యార్థులు వివరించారు. ఆయన చరిత్రపై విద్యార్థులు వ్యాసాలు రాశారు. ఇందులో ఎంపికైన ముగ్గురికి బహుమతి ప్రదానోత్సవం చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్ గుప్తా, సభ్యులు వన్నపరాజు, అవోపా సభ్యులు వెంకటేశ్వర్లు, రఘు, మమతాశ్రీ, అనూష, అరుణ, పాఠశాల కరస్పాండెంట్ దుర్గేష్ వాల్మీకి ఉన్నారు.

మార్క్‌ఫెడ్ ద్వారా పంటలు కొనాలి

- శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి

ప్రజాశక్తి - గోనెగండ్ల

రైతుల పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడంతో పాటు పంట నిల్వ కోసం శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో చేతికి వచ్చిన ఉల్లి పంటలను పరిశీలించారు. పంట తడిసిపోయి అమ్మకానికి ఇబ్బంది పడుతున్న రైతులను సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ, ఎమ్‌డి.ఆనంద్ బాబు పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీగా వర్షాల కారణంగా చేతికొచ్చిన పంటలు తడుస్తున్నాయని తెలిపారు. గిడ్డంగులు లేకపోవడంతో రాత్రింబవళ్లు వర్షానికి తడుస్తూ ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని పంటను కాపాడుకుంటున్నారని చెప్పారు. గోనెగండ్ల మండలం వీరంపల్లి గ్రామానికి చెందిన కౌలురైతు గిడ్డయ్య రెండెకరాల భూమిని కౌలుకు తీసుకొని ఎకరా భూమిలో వేరుశనగ, మరో ఎకరాలో ఉల్లి పంటను వేసుకున్నారని తెలిపారు. వేరుశనగ పంట సంపూర్ణంగా నష్టం కాగా చేతికొచ్చిన ఉల్లి పంటను దాచుకునే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గిట్టుబాటు కాకపోయినా పంట పొలం వద్దే అమ్మకానికి సిద్ధపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రూ.50 వేల కౌలు, రూ.లక్ష పెట్టుబడి, రైతు కుటుంబం శ్రమతో బయటకు వచ్చిన ఉల్లి పంట మార్కెట్‌లో క్వింటా రూ.5 వేల దాకా ధర పలుకుతున్నా, రూ.3 వేల నుంచి రూ.3,500లకే ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. రైతుల పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని, పంటను దాచుకునేందుకు శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రాంతాలను వెంటనే అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. లేకపోతే రైతులందరినీ కూడగట్టి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు రంగప్ప, సుజాత, రైతులు సురేష్, లక్ష్మన్న పాల్గొన్నారు.


ఉల్లి రైతులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

గుడేకల్ కొండల్లో చిరుత సంచారం

- గాలింపు చర్యలు చేపట్టాలి - గ్రామస్తుల డిమాండ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మండలంలోని గుడేకల్ గ్రామ శివారులోని సుశీలమ్మ కొండల్లో మూడు రోజుల క్రితం చిరుత పులి సంచరిస్తూ ఒక మేకను చంపడంతో గొర్రెల కాపరులు భయం గుప్పెట్లో వణుకుతున్నారని గ్రామస్తులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడారు. చిరుతపులి రోడ్డుపై లేదా జనజీవనంలోకి వచ్చే అవకాశం ఉందని, అటవీ శాఖాధికారులు సుశీలమ్మ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. ఏడాది క్రితం గుడేకల్ కొండల్లో చిరుత పులి సంచరించడంతో గొర్రెల కాపరులు వల వేసి పులిని బంధించినందుకు గొర్రెల కాపరులపై చర్యలు తీసుకున్నారని తెలిపారు. తర్వాత కొన్ని నెలలకు సుశీలమ్మ కొండల్లో రెండు పులులు సంచరిస్తున్నాయని గొర్రెల కాపరులు పసిగట్టారని చెప్పారు. వారిపై అటవీ శాఖాధికారులు కేసులు నమోదు చేస్తారని భయపడి సమాచారం ఇవ్వకుండా ఉండిపోవాల్సి వచ్చిందన్నారు. సుశీలమ్మ కొండల్లో రెండు పులులు సంచరిస్తున్నాయని, వాటిని బంధించి సంరక్షించాలని అటవీ శాఖాధికారులకు సోషల్ మీడియా ద్వారా ముందస్తుగా సమాచారం అందించినా ప్రయోజనం లేకపోయిందని మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్రప్రసాద్ తెలిపారు. అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో కొన్ని రోజుల్లోనే చిరుత పులి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిందని చెప్పారు. ఇది కేవలం అటవీ శాఖాధికారుల నిర్లక్ష్యమేనని విమర్శించారు.

వాహనాల దొంగ అరెస్టు

- పరారీలో మరొకరు - ఐదు బైకులు, ఒక ఆటో స్వాధీనం
- రివార్డులు అందుకున్న హెడ్ కానిస్టేబుళ్లు

ప్రజాశక్తి - మంత్రాలయం

జల్సాకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న యువకుని అరెస్టు చేసినట్లు ఇన్‌ఛార్జీ డీఎస్పీ శ్రీనివాసాచారి తెలిపారు. ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. దొంగ, వాహనాలు మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సి.బెళగల్ మండలం పోలకల్లు గ్రామానికి చెందిన ఉప్పర వీరేష్, దేవరకొండ మండలం తెర్నేకల్లు గ్రామానికి చెందిన రాజు వాహనాలను దొంగలించి కర్ణాటక రాష్ట్రంలో అమ్ముకునే వారని విచారణలో తేలిందని చెప్పారు. దొరికిన వాహనాలను స్వాధీనం చేసుకొని దొంగను రిమాండ్‌కు తరలించామని తెలిపారు. వీరిద్దరూ కలిసి మంత్రాలయం, ఎమ్మిగనూరు పట్టణం, కోసిగి, కర్నూలు నగరం, అనంతపురం జిల్లా కల్యాణదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని రోడ్డుపై ఆగి ఉన్న ఐదు (యుర్నికార్న్, ఎఫ్ జెడ్, హీరో హోండా, ప్లాటినం, హోండా షైన్) మోటార్ బైక్‌లను, అప్పే ఆటోను చోరీ చేశారని చెప్పారు. వాటి విలువ సుమారు రూ.3.60 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. సిఐ రామంజులు, ఎస్ఐ పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ రాఘవేంద్ర, కానిస్టేబుల్ దశరథ్ రాముడు దర్యాప్తు చేశారని తెలిపారు. పోలకల్లుకు చెందిన వీరేష్ దొరికాడని, రాజు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ రాఘవేంద్ర, కానిస్టేబుల్ దశరథ్ రాముడును అభినందించి నగదు రివార్డులు అందించారు. హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కోదండ రామిరెడ్డి, కానిస్టేబుళ్లు గోవిందరాజులు, రాఘవేంద్ర, జమీర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనివాసాచారి

ఆదోని సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని డివిజన్ మూడో సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడారు. యుపిఎస్‌సి 2022 బ్యాచి శిక్షణ సంవత్సరం పాటు ముస్సోరిలో పూర్తి చేసుకుని అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్‌గా కడపలో పని చేశానని తెలిపారు. మొదటి పోస్టింగ్ ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. ఆదోని డివిజన్ నిరక్షరాస్యత, వలసలు, సాగు, తాగునీటి సమస్యలను నివారించడానికి కృషి చేసి ప్రభుత్వం సూచించిన ప్రణాళికలను అమలు చేసి ఆదోని డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం డివిజన్‌లోని తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో రెవెన్యూ సదస్సులు, వందరోజుల ప్రణాళికను ఎలాంటి తప్పులూ లేకుండా పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ప్రతి సెక్షన్‌ను పరిశీలించారు.


కార్యాలయంలో సెక్షన్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

హాస్టల్ మార్చాలని వినతి

పట్టణంలోని మైనార్టీ కాలనీ శివారులో ఉన్న ఎస్సీ కళాశాల హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరుకుందని, మరో భవనంలోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడారు. పట్టణంలోని ఎమ్మిగనూరు టర్నింగ్ పోలీసు కంట్రోల్ రూమ్ వెనకాల హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉందని, అందులో హాస్టల్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని విన్నవించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గౌస్ ఉన్నారు.


కూలిన వంతెనను పరిశీలించిన సబ్ కలెక్టర్

కౌతాళం : మండలంలోని ఉప్పరహాల్ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కూలిపోయిన వంక వంతెనను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుధవారం పరిశీలించారు. వంతెన కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని గ్రామ నాయకులు, మాజీ ఎంపిపి చంద్రకాంత్ కుమారుడు మాబు సాబ్, మాజీ సర్పంచి ఈరన్న, రైతు కూలీ సంఘం నాయకులు నాగేంద్ర సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు, హైస్కూల్, కళాశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, బస్సు రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వివరించారు. ఈ వంక వర్షాకాలంలో వర్షపు నీటితో ఉధృతంగా ప్రవహిస్తుందని, వీలైనంత త్వరగా వంతెన ఎత్తును పెంచి నిర్మించాలని కోరారు. తహశీల్దార్ మల్లికార్జున స్వామి, గ్రామ నాయకులు రంగస్వామి, గాదిలింగ, అయ్యప్ప, కురువ భీర మల్లయ్య, కురువ కోసిగి సురేష్ పాల్గొన్నారు.


వంతెన ఎత్తు పెంచి నిర్మించాలని కోరుతున్న నాయకులు

నలుగురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - ఆదోని



ఆదోని నియోజకవర్గం నుంచి నలుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కర్నూలు సునయన ఆడిటోరియంలో మంత్రులు, కలెక్టర్, విద్యాశాఖ అధికారుల చేతులమీదుగా అవార్డులను అందుకోనున్నారు. ఆదోని పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఎస్.రాజా సతీష్, విరుపాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోదే వెంకోబా, దొడ్డనకేరి జడ్‌పి పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు వై.వెంకటసుబ్బయ్య, ఆర్‌జి నగర్ జడ్‌పి పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు నరసింహారెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. వీరంతా వినూత్నమైన విద్యా బోధన ద్వారా విద్యార్థులను ఆకట్టుకోవడమే కాకుండా ఉత్తమ ఫలితాలు, పాఠశాలలకు సమయానికి వెళ్లడం, సెలవులు కూడా ఎక్కువగా వినియోగించుకోకపోవడంతో అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల బుధవారం వారు సంతోషం వ్యక్తం చేశారు. పలువురు ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

వరద బాధితులకు విరాళం సేకరణ

ప్రజాశక్తి - ఆస్పరి

విజయవాడ, కృష్ణా వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప తెలిపారు. బుధవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విజయవాడ, కృష్ణా జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అక్కడి ప్రజలు తినడానికి, తాగడానికి నీళ్లు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఇలాంటి సమయంలో వరద బాధితులకు అండగా నిలవాలని పేర్కొన్నారు. పాల ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, అన్నం ప్యాకెట్లు అందిస్తున్నామని తెలిపారు. వరద బాధితులకు సహాయంగా నిలవాలని కోరుతూ ఆస్పరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నారాయణ ప్రైమ్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి విరాళం సేకరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మసాల రవి, మండల అధ్యక్ష, కార్యదర్శులు తరుణ్, మాజీ జిల్లా నాయకులు వినోద్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం మండలం సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. సిఆర్ఎంటిలు, డిటిపి, అకౌంటెంట్, కెజిబివి ఎస్ఒ, సిఆర్‌టిలు, మెసెంజర్లు కలిసి కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా జెఎసి నాయకులు ఎవి.నాగేశ్వరరావు, మహ్మద్ రఫీ, వై.శాంతి కుమారి, ఈ.రంగన్న ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులు వై.రామాంజనేయులు, ఉపాధ్యక్షులు ఎం.మాబాష, ప్రధాన కార్యదర్శి సి.రమేష్, ట్రెజరర్ కె.రామన్న, సభ్యులు సి.వరదరాజులు, పుష్పావతి, హెచ్.హైమావతి, షబానా, సాయికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం - కేసు నమోదు

ప్రజాశక్తి - గోనెగండ్ల



గోనెగండ్లలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న పూజారి అనిల్ కుమార్ (17) అనే విద్యార్థి కనిపించకుండా పోవడంతో కేసు నమోదు చేసినట్లు గోనెగండ్ల సిఐ ఎ.గంగాధర్ తెలిపారు. ఆయన వివరాల మేరకు... గోనెగండ్ల శ్రీరామ నగర్ కాలనీకి చెందిన పూజారి అనిల్ కుమార్ ఎమ్మిగనూరులోని ఓ ప్రయివేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈనెల 1న మధ్యాహ్నం 3.30 గంటలకు తన స్నేహితునికి పుస్తకం ఇవ్వడానికని ఇంటి నుంచి వెళ్లిన అనిల్ కుమార్ తిరిగి ఇంటికి రాలేదు. ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో రెండు రోజులుగా బంధువుల ఇళ్లలో, అన్ని చోట్లా వెతికినప్పటికీ ఆచూకీ తెలియలేదు. బుధవారం యువకుని తల్లి పూజారి పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా

ప్రజాశక్తి - దేవనకొండ

ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా డిమాండ్ చేశారు. బుధవారం జూనియర్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. అబ్దుల్లా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని తెలిపారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ దేవనకొండ మండల కమిటీని 18 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సంతోష్, రవితేజ, ఉపాధ్యక్షులుగా రాకేష్, రంజిత్, సహాయ కార్యదర్శులుగా సిద్ధు, సాయికుమార్, శివశంకర్‌ను ఎన్నుకున్నారు.

రహదారులను పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వర్షం కారణంగా దెబ్బతిన్న పట్టణంలోని ప్రధాన రహదారులన్నింటినీ మూడు రోజుల్లోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. పట్టణంలోని శివ సర్కిల్, కర్నూలు బైపాస్ రోడ్డులోని ప్రధాన రహదారులు గుంతలు పడడంతో బుధవారం ఆర్‌అండ్‌బి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో రహదారులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత వైసిపి పాలనలో గంప ఇసుక కూడా వేసి రోడ్లు బాగు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు పాడయ్యాయని తెలిపారు. వాటికి మరమ్మతులు చేపట్టి రోడ్లు సక్రమంగా చేసే విధంగా చర్యలు చేపడతామని చెప్పారు. అలాగే గ్రామాల్లో కూడా రహదారులకు మరమ్మతులు చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.


ఎమ్మిగనూరులో రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీవీ

ఆదోనిరూరల్ : ఆదోని పట్టణ రహదారులను బాగు చేసి చూపిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలిపారు. బుధవారం శివారులోని రాయచూరు, సిరుగుప్ప, సింగనూరు, మంత్రాలయం రహదారిలో తాత్కాలిక రహదారి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గంప మట్టి కూడా వేసి రహదారులను బాగు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు, వాహనాల తాకిడి వల్ల రహదారులు పూర్తిగా గుంతలు, గోతులు పడ్డాయని తెలిపారు. వీటికి తాత్కాలికంగా మరమ్మతులు చేసి, వర్షాలు తగ్గాక పూర్తిస్థాయిలో కొత్త రహదారులు వేసి ఇబ్బందులను దూరం చేస్తామన్నారు. ఇన్‌ఛార్జీ కమిషనర్ డాక్టర్ అనుపమ, ఎఇ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


ఆదోనిలో రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి


ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న టిడిపి నాయకులు

గొర్రెల కాపరుల సంఘం ప్రెసిడెంట్‌గా కొండారెడ్డి

ప్రజాశక్తి - నందవరం

గొర్రెల పెంపకందారుల సహకార సంఘం గ్రామ ప్రెసిడెంట్‌గా గొల్ల పెద్ద కొండారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా బోయ ఈరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పశువుల డాక్టర్ హేమంత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గొర్రెల కాపరుల సహకార సంఘం ఎన్నికైన సందర్భంగా కొండారెడ్డి టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, టిడిపి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్ అధ్యక్షతన ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డికి శాలువా, పూలమాలతో సన్మానించారు. పెద్ద సోమన్న, ఈ.ఈరన్న, ఈ.ఉరుకుంద గౌడ్, గాది లింగప్ప, బజారి, మాజీ సర్పంచి బాలరాజు, మాజీ వైస్ సర్పంచి తాయన్న, రాముడు, అర్జున్ యాదవ్, ధనుంజయ్, తులసి రామ్ పాల్గొన్నారు.

విద్యార్థుల సంరక్షణకు బాధ్యతగా వ్యవహరించాలి : ఎంఇఒలు

ప్రజాశక్తి - నందవరం

పాఠశాల విద్యార్థుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎంఇఒలు తెలిపారు. బుధవారం నందవరం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారులు మాట్లాడారు. పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధగా మెలగాలని తెలిపారు. వంట చేసే సిబ్బంది శుభ్రంగా వంటలు వండాలని, శుభ్రమైన కూరగాయలు, ఆకుకూరలు ఉపయోగించాలని సూచించారు. మెనూలో ఏవైనా మార్పులు కావాలంటే తెలపాలని కోరారు. విద్యా కమిటీ ఛైర్మన్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు వారంలో రెండుసార్లు పాఠశాలలను సందర్శించాలని తెలిపారు. మండలంలో రోజూ ఒక పాఠశాలను తాము సందర్శిస్తామని చెప్పారు. ఎంపిడిఒ దశరథ రామయ్య, ఎంఇఒలు రఘునాథ్, రామాంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ ఛైర్మన్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వంట చేసే సిబ్బంది పాల్గొన్నారు.

నాగరాజుకు వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలి

- వికలాంగుల సంఘం కన్వీనర్ విజయ్, కో కన్వీనర్ ఎర్రి స్వామి

ప్రజాశక్తి - మంత్రాలయం

వికలాంగుల జిల్లా అధ్యక్షులు బీసీ.నాగరాజుకు రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని వికలాంగుల సంఘం కన్వీనర్ ఎం.విజయ్, కోకన్వీనర్ పి.ఎర్రిస్వామి కోరారు. బుధవారం స్థానిక కర్ణాటక అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వికలాంగుల సంక్షేమాభివృద్ధికి, హక్కులు, చట్టాలు, రాయితీ, రిజర్వేషన్ల సాధన కోసం నాగరాజు ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. వికలాంగుల సంక్షేమ కార్పొరేషన్‌లో జనసేన పార్టీ తరఫున ఛైర్మన్‌గా నామినేటెడ్ పదవి కల్పించాలని కోరారు. వికలాంగుల జెఎసి విద్యా విభాగం నాయకులు బి.భీమేష్, వికలాంగుల సంఘం కార్యవర్గ సభ్యులు బి.భీమేష్, ఎం.రాజేష్, ఎం.సురేష్, కె.వీరేష్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేయాలి'

ప్రజాశక్తి - నందవరం

పూలచింత గ్రామం ఎంపియుపి పాఠశాల విద్యార్థులను కులం పేరుతో దూషించిన ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు పవన్‌ను సస్పెన్షన్ చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు శాంతి రాజు కోరారు. బుధవారం ఎంఆర్‌పిఎస్ నాయకులు ఊరి చివర నుంచి పాఠశాల వరకు ర్యాలీగా వెళ్లి స్కూల్ ముందు ధర్నా చేపట్టారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు శాంతిరాజు, బుజ్జిబాబు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరినీ సమానంగా చూడాల్సిన ఉపాధ్యాయులే కులవివక్ష చూపడం బాధాకరమన్నారు. శ్రావణమాసం పేరుతో దళిత విద్యార్థులను దూరంగా కూర్చోబెట్టడం, కులం పేరుతో దూషించడం సిగ్గుచేటన్నారు. అధికారులు స్పందించి వారిని సస్పెన్షన్ చేయాలని కోరారు. పరంపోగు సురేష్, పకీరప్ప, నాగేష్, పూలచింత వీరేష్, సపోగు దేవదానం, చిన్న రాజు, పూలచింత రాజు, పూలచింత బుజ్జి పాల్గొన్నారు.

త్వరలో రోడ్డు నిర్మాణం పూర్తి

- నందవరం రోడ్లను పరిశీలించిన గురురాజ్ దేశాయ్

ప్రజాశక్తి - నందవరం

త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్ తెలిపారు. బుధవారం దుర్భరంగా మారిన నందవరం వయా ముగతి ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ప్రధాన రహదారిని నిర్మించడంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలిపారు. వైసిపి ఐదేళ్లలో ఈ రహదారిపై చాలా ప్రమాదాలు జరిగి చనిపోయిన సంఘటనలు ఉన్నాయని చెప్పారు. ఈ రోడ్డు పరిస్థితి గురించి ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డికి వివరించినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. త్వరలోనే రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. రామన్న గౌడ్, కె.శివ, వడ్డే గోపాల్, సలీం, రాజు, అజయ్ పాల్గొన్నారు.


రోడ్డును పరిశీలిస్తున్న గురురాజ్ దేశాయ్

ప్రశాంతంగా వినాయక చవితి

- ఇన్‌ఛార్జీ డీఎస్పీ శ్రీనివాసాచారి

ప్రజాశక్తి - మంత్రాలయం


కౌతాళంలో మాట్లాడుతున్న సిఐ అశోక్ కుమార్

వినాయక చవితి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జీ డీఎస్పీ శ్రీనివాసాచారి కోరారు. బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో సిఐ రామాంజులు ఆధ్వర్యంలో ఎస్ఐ పరమేష్ నాయక్ అధ్యక్షతన వినాయక మండపాల శాంతి కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విగ్రహాల ఏర్పాటులో యాప్ ద్వారా అనుమతి తీసుకోవాలని, ఐదుగురు సభ్యుల కమిటీతో మండపం నిర్వహణ బాధ్యతలను ఇస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వారే బాధ్యత వహించాలని హెచ్చరించారు. అలాంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. **కౌతాళం** పోలీసు స్టేషన్‌లో హిందూ, ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ కుమార్, ఎస్ఐ మహ్మద్ రిజ్వాన్ మాట్లాడారు. వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. మండలంలో వినాయక ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా ఎన్నో ఏళ్ల నుంచి నిర్వహించుకుంటున్నామని విశ్వహిందూ పరిషత్ మారుతి మోహన్, టిడిపి నాయకులు ఉల్లిగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య పేర్కొన్నారు. ఉత్సవాల సమయంలో విద్యుత్ కోతలు లేకుండా అధికారులు చూడాలని కోరారు. టిడిపి నాయకులు చౌదరి బసవరాజు, రామలింగ, వైసిపి నాయకులు సుబ్బరాజు, ఉపేంద్ర పాల్గొన్నారు. **దేవనకొండ :** మండలంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతులు తీసుకోవాలని సిఐ విజయ భాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తెలిపారు. నిమజ్జన సమయాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా నిర్వాహకులు చూసుకోవాలని సూచించారు.

మిద్దె కూలిన వివరాలు అందజేయాలి

- తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్


ప్రజాశక్తి - చిప్పగిరి


చిప్పగిరిలో మహిళకు నగదు అందజేస్తున్న తహశీల్దార్

అధిక వర్షాలతో మిద్దెలు కూలిన వారి వివరాలను సంబంధిత రెవెన్యూ కార్యదర్శులకు అందజేయాలని తహశీల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. పాక్షికంగా పడిపోయిన మిద్దెల వివరాలను ప్రభుత్వానికి పంపించిన నేపథ్యంలో ప్రభుత్వం అందించిన పరిహారాన్ని బుధవారం చిప్పగిరిలో రెవెన్యూ కార్యదర్శి తిమ్మప్ప ఆధ్వర్యంలో సంబంధిత మహిళలకు తహశీల్దార్ చేతుల మీదుగా రూ.4 వేల నగదు, 20 కిలోల బియ్యం, కిలో చక్కెర అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. కాజీపురం 2, నగరడోన 1, ఏరూరు 1, చిప్పగిరి 4 మొత్తం ఎనిమిది మందికి పరిహారం అందించామన్నారు. సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, సర్వేయర్ హనుమా నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
44వ వార్షికోత్సవ
ప్రత్యేక అనుబంధం - ఎమ్మిగనూరు
సెప్టెంబర్ 2024 | 12 పేజీలు

44 ఏళ్ల ప్రజాశక్తి...


ప్రజాశక్తి విజయవాడ ఎడిషన్ ప్రారంభ సభలో మాట్లాడుతున్న పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజాశక్తి - కర్నూలు ప్రత్యేక ప్రతినిధి

దోపిడీ రహిత సమ సమాజ నిర్మాణానికి 'ప్రతి అక్షరం... ప్రజల పక్షం' అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రికలోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటోంది. ప్రస్తుతం మన చేతుల్లో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 43 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్నది. ప్రజాశక్తి పత్రిక జాతీయోద్యమ కాలం నుంచే వెలువడుతోంది.జాతీయోద్యమ కాలంలోనే 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా మద్రాసులో మొదటిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలయింది. జాతీయోద్యమ నాయకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటీషు హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్ర్యం వచ్చాక 1948లోనూ నిషేధానికి గురైంది. తెలంగాణ విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్రపై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురిచేశారు. 1969లో వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పునఃప్రారంభమైంది. ఆ తర్వాత 1981 ఆగస్టు 1 నుంచి దినపత్రికగా రూపుదిద్దుకొని దాదాపు 4 దశాబ్దాలపాటు శ్రామిక వర్గం, శ్రామికవర్గానికి పీడిత, తాడితులకు, అభివృద్ధి కాముకులకు, అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొనసాగుతోంది. భూ పోరాటమైనా, వ్యవసాయ కార్మికుల కూలి పోరాటాలైనా, అన్నదాతల ఆకలి పోరాటాలకైనా, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసమైనా ప్రజాశక్తి 'నేనున్నాన'ంటూ వారికి అండగా

వార్త 3లో









కేటాయింపుల్లోనే పరిశ్రమలు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పాణ్యం నియోజకవర్గ పరిధిలో ఓర్వకల్లు పరిసరాల్లో వేలాది ఎకరాల భూములను ఎపిఐఐసి సేకరించింది. ఓర్వకల్లు మండల పరిధిలో సుమారుగా 11 గ్రామాల్లో 7,227 ఎకరాల భూములను సేకరించారు. ఆ పరిశ్రమలు కేవలం కేటాయింపులకే పరిమితమయ్యాయి. ఏళ్లు గడుస్తున్నా పరిశ్రమల ఏర్పాటుకు అడుగులు ముందుకు పడటం లేదు. సేకరించిన భూముల్లో 7,182.67 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 2016లో జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ కోసం 413.19 ఎకరాలను కేటాయించారు. బ్రాహ్మణపల్లె వద్ద 43.93 ఎకరాల్లో ఎంఎస్ఎం పార్క్ పేరుతో భూములను కేటాయించారు. ఇక్కడ మౌలిక వసతుల కల్పన పేరుతో రహదార్ల నిర్మాణం, సిసి డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు. ఇక్కడ 9 మంది మాత్రమే పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కంపెనీల పేరుతో రిజిస్ట్రేషన్లు చేయించారు. గుట్టపాడు వద్ద 1,081 ఎకరాలు, కన్న మడకల వద్ద 213 ఎకరాలు, కొమరోలు వద్ద 1,557 ఎకరాలు, మిదివేముల వద్ద 1,564 ఎకరాలు, ఎన్ కొంతల పాడు వద్ద 95.98 ఎకరాలు, ఓర్వకల్లు వద్ద 35.62 ఎకరాలు, పాలకొలను గ్రామంలో 241.12 ఎకరాలు, పూడ్చెర్ల వద్ద 284 ఎకరాలు, సోమయాజుల పల్లె వద్ద 1,129 ఎకరాలు, ఉప్పలపాడు వద్ద 757 ఎకరాల చొప్పున మొత్తం ఆయా గ్రామాల శివార్లలో భూములను పరిశ్రమల పేరుతో సేకరించి పెట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఓర్వకల్లులో మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు వేలాది ఎకరాలను కేటాయించారు. పంటలు పండే భూములను రైతుల నుంచి తీసకున్న అప్పటి సర్కార్ పారిశ్రామిక వేత్తల నుంచి పరిశ్రమలను స్థాపించటంలో చొరవచూపలేక పోయిందన్న విమర్శలను మూటగట్టుకుంది. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు 2016 ఆగస్టు 17న, 2018లో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీకి ఓర్వకల్లు సమీపంలో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ఇది 2,989 కోట్లతో ఏర్పాటవుతుందని, 2019లో భూములను కంపెనీల పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ప్రస్తుతం ఈ కంపెనీ పనులను ప్రారంభించింది. ఇది పూర్తయితే ఆరు వేల మందికి ఉపాధి కలగనుంది. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్‌కు దాదాపుగా 13 వేల ఎకరాల భూమిని కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతుల కల్పన సంస్థ వాటిని సేకరించింది. అయితే ఆయా గ్రామాల్లో రోడ్లు, విద్యుత్, నీరు ఇతర సదుపాయాలను కల్పించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేలా ప్రభుత్వం ఆకర్షించాలి. వైసిపి ప్రభుత్వం వచ్చాకా బ్రాహ్మణపల్లె వద్ద రూ.10 కోట్లతో బ్రాహ్మణపల్లి దగ్గర రోడ్లు, డ్రయినేజి, విద్యుత్ లైన్ పనులు చేపట్టారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల నుంచి నీటిని సరఫరా చేస్తామని చెప్పినా తరువాత దానిపై శ్రద్ధ పెట్టలేదు. ఓర్వకల్లు వద్ద ఓ రిజర్వాయర్, తగండెంచ వద్ద మరో రిజర్వాయర్‌ను నిర్మించి అక్కడి నుంచి సమీప గ్రామాల పరిశ్రమలకు సరఫరా చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం రూ.450 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు కర్నూలు ఎమ్మెల్యేగా గెలుపొందిన టిజి భరత్‌కు పరిశ్రమల శాఖ కేటాయించడంతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ మళ్లీ వైభవాన్ని సంతరించుకుని పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని జిల్లా వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు. తాజాగా కేంద్ర బడ్జెట్‌లో ఓర్వకల్లు పారిశ్రామికవాడలో రోడ్లు, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఎంత మేర నిధులు కేటాయిస్తున్నారో స్పష్టతనివ్వలేదు. కేంద్రం ప్రకటనతోనూ జిల్లా వాసుల్లో ఆశలు పెరుగుతున్నాయి.

APIIC The Future is Here

జిల్లాలో సారవంతమైన భూములున్నాయి

- రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ



జిల్లాలో సారవంతమైన భూములున్నాయి. ప్రధానంగా నల్లరేగడి నేలలు, ఎర్రరేగడి నేలలు ఉండడం వల్ల అన్ని రకాల పంటలకు అనువైన భూమిగా ఉంది. జిల్లాలో ప్రధానంగా పశ్చిమ భాగంలో నీటి లభ్యత లేక ఎక్కువ భూభాగం వర్షాధారంపై ఆధారపడింది. ఈ ప్రాంతంలో సాగునీటి సౌకర్యానికి అవకాశాలున్నా పాలకులకు చిత్తశుద్ధి లోపించడం వల్ల నిత్యం కరువు బారిన పడి నాగరికంగా వెనుకబాటుకు గురైంది. వ్యవసాయ కార్మికులతో పాటు చిన్న, సన్నకారు రైతులు, చివరికి 20 ఎకరాల భూములున్న రైతులు కూడా దేవనకొండ, ఆలూరు, ఆస్పరి, పత్తికొండ, తుగ్గలి ప్రాంతాల్లో వలసలు వెళ్తున్నారు.

జిల్లాలో సాగు మొత్తం భూమి 10,53,800 ఎకరాలు. ఇందులో వ్యవసాయానికి పనికిరాని భూమి 4,60,529 ఎకరాలుగా ఉంది. ప్రస్తుతం నీటి పారుదల ఉన్న భూమి 1,68,890 ఎకరాలు మాత్రమే. ఈ భూమి మొత్తం కాలువలు, బోర్లు, బావులు, చెరువులు కింద సాగవుతోంది. ఇరిగేషన్ సౌకర్యం లేని భూమి 9,65,000 ఎకరాలకు పైగా ఉంది. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు 3,25,000 ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులు 2,80,000 కుటుంబాలున్నాయి. వీరి చేతిలో అత్యంత తక్కువ భూమి ఉంది. ధనిక భూస్వాములు (30 శాతం మంది) చేతిలో 70 శాతం భూమి ఉంది. అదే విదంగా జిల్లాలో 20,000 ఎకరాలకు పైగా దేవదాయ భూమి ఉంది. ఈ భూములన్నీ రాజకీయ పలుకుబడి కలిగిన వారు చేజిక్కించుకొని అనుభవిస్తున్న పరిస్థితి ఉంది.

నీటి వనరులు

జిల్లాలో తుంగభద్ర, కృష్ణానదులు ప్రవహిస్తున్నాయి. వీటి ద్వారా ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి, కెసి కెనాల్, హంద్రీనీవా కాలువలు ఉన్నాయి. గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకం ఉంది. తుంగభద్ర నది నుంచి మనకు రావాల్సిన నీటి వాటా 73 టిఎంసిలు. ఆ నీటితో ఆరు నియోజక వర్గాల్లో 1,58,805 ఎకరాల్లో పంటలు పండాల్సి ఉంది. కాగా కర్ణాటక రాష్ట్ర జలచౌర్యం వల్ల ఎగువ ప్రాంత రైతులు అక్రమ ఆయకట్టు వల్ల 65 వేల ఎకరాలకు కూడా నీరందడం లేదు. 75 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ పైపులైన్ వేసి మనకు రావాల్సిన నీటి వాటాను తెచ్చుకోగలిగితే ఆరు నియోజక వర్గాల్లో కొంతైనా భూములు సాగు చేసుకొనేందుకు వీలుంటుంది. కెసి కాలువ కింద సాగవుతున్న భూమి కేవలం కర్నూలుకు 3000 ఎకరాలకు ఇస్తున్నది. గురురాఘవేంద్ర ప్రాజెక్టు కింద 50 వేల ఎకరాలకు గాను ఇస్తున్నది 4 వేల ఎకరాలకు మాత్రమే. ఎల్ఎల్‌సి కింద 1.51 లక్షల ఎకరాలకు గాను 30 వేల ఎకరాలకు మాత్రమే ఇస్తున్నారు. హెచ్ఎల్‌సి కింద 15 వేల ఎకరాలకు గాను ఏమీ ఇవ్వడం లేదు. గాజులదిన్నె ప్రాజెక్టు కింద 25,500 ఎకరాలకు గాను ఏమీ ఇవ్వడం లేదు. హంద్రీ నీవా కింద 80,000 ఎకరాలకు గాను ఏమీ ఇవ్వడం లేదు. బోర్‌వెల్స్ కింద 1,14,832 ఎకరాలు సాగు అవుతోంది. జిల్లాలో వర్షపాతం సగటున 670 మిల్లీమీటర్లు కురవాలి. ఒకే రోజు ఎక్కువ కురిసిన వర్షాన్ని లెక్కలేస్తూ సగటు వర్షపాతం నమోదైనట్లు ప్రభుత్వం చెబుతోంది. జిల్లా అంతటా సగటు వర్షపాతం కురవక గత కొన్ని సంవత్సరాలుగా కరువు, కాటకాలతో జిల్లాలో దుర్భిక్షం నెలకొంది. ఖరీఫ్‌లో సుమారు 10,00,000 ఎకరాలు సాగవుతుండగా, రబీలో 3,00,000 ఎకరాలు మాత్రమే సాగు చేస్తారు. జిల్లాలో ప్రధాన పంటలుగా పత్తి, మిరప, వేరుశనగ, పప్పుశనగ, జొన్న, మొక్కజొన్న, ఉల్లి, టమోటా, సజ్జలు, ఆముదాలు, వరి, వాము తదితర పంటలు సాగు చేస్తారు. సాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు తగ్గి ఆర్థిక వెసలుబాటుతో నాగరికత పెంపొంది జిల్లా అభివృద్ధికి దోహదపడుతుంది.

9 లక్షల ఎకరాలు నీటి సౌకర్యం లేక వర్షాధారంతో పంటలు వేస్తే వర్షాలు కురవక వేసిన పంటలు ఎండి రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2008 నుంచి 2023 వరకు వరుసగా కరువు తాండవిస్తోంది. అధిక వర్షాలు, వర్షాలు లేక కరువులు వచ్చి రైతులు ఆర్థికంగా చితికిపోయారు. వలసలు అధికమయ్యాయి. వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, మందుల ధరలు పెరగడం, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు తమ భూములను కౌలుకు ఇస్తున్నారు లేదా అమ్ముకుంటున్నారు. కౌలు దారులు గణనీయంగా పెరుగుతున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో కౌలు రైతులే అధికంగా ఉన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. 2011, 2023 సంవత్సరంలో జిల్లా అంతటా కరువుగా ప్రకటించిన ప్రభుత్వం నష్టపరిహారం మాత్రం తక్కువ ఇచ్చింది. వేలాది మంది లబ్ధిదారులు నష్టపరిహారం అందక ఆందోళన చేసినా ప్రభుత్వం స్పందించలేదు.

జిల్లాలో కౌలుదారుల సంఖ్య పెరుగుతోంది. రైతులు తమ భూములను కౌలుకిచ్చి ఇతర వ్యాపారాలు, వృత్తులు చేసుకుంటూ పట్టణాలకు వెళ్తున్నారు. జిల్లాలో సుమారు లక్ష మంది కౌలురైతులున్నారని ప్రభుత్వ గణాంకాల ద్వారా తెలుస్తోంది. కౌలుదారులకు గుర్తింపు కార్డులిచ్చి పంట రుణాలు, నష్ట, బీమా పరిహారాలు ఇవ్వడం లేదు. కౌలు కార్డు ఇవ్వడానికి భూ యజమానితో లింక్ పెట్టడం వల్ల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందడం లేదు. కౌలుదారులు బయట ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చుకుంటూ కౌలు, అప్పులు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

గతంలో రైతు పండించిన పంటలో కొంత భాగం విత్తనాల కోసం తీసి పెట్టి వాటితోనే పంటలు వేసేవారు. కానీ ప్రాసెసింగ్ పేరుతో ప్రభుత్వం, బహుళజాతి కంపెనీలు విత్తనాలు శుద్ధి చేసి ప్యాకెట్ల రూపంలో అమ్మడం, బహుళ జాతి కంపెనీలు వాటి ధరను విపరీతంగా పెంచి వేయడం ద్వారా రైతులపై విపరీతమైన భారం పడింది. ప్రభుత్వ పరిశోధన సంస్థలకు నిధులు ఇవ్వకపోవడం వల్ల మంచి విత్తనోత్పత్తి చేయలేకపోతున్నారు. 80 శాతం విత్తన మార్కెట్ బహుళజాతి కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఎరువులు సరిపడా నిల్వ చేయకపోవడం, సీజన్‌లో బ్లాక్ మార్కెట్‌కు తరలిపోవడం వల్ల ధరలు పెంచి ప్రయివేట్ వ్యాపారులు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తి వేసి ధరలపై నియంత్రణ ఎత్తివేయడం వల్ల డిఎపి లాంటి ఎరువులు 400 శాతానికి పైగా పెరిగి రైతులపై భారం పడింది. రైతుకు సరిపడ ఎరువులు ప్రభుత్వం అందించే స్థితిలో లేదు. సబ్సిడీ పథకాలు ముఖ్యంగా యంత్రాలు, షెడ్లు, డ్రిప్ పథకాలు, గోదాములు మొదలగునవి ధనిక భూస్వాములకు మాత్రమే అందుతున్నాయి. పేద రైతులకు పెట్టుబడి పెట్టే శక్తిలేదు. సబ్సిడీ పథకాలు వారికి అందవు.

రైతులు పండించిన పంట మార్కెట్‌కు తరలించే సీజన్‌లో ధరలు తగ్గిపోతున్నాయి. రైతులు పంటలు అమ్ముకున్న తర్వాత ధరలు పెరుగుతాయి. ఉల్లి గోదాములు లేక తక్కువ ధరకే ఉల్లి పంటను అమ్ముకుంటున్నారు. టమోటాను నిల్వ చేసేందుకు శీతల గిడ్డంగులు లేక పైసలకు అమ్ముకుంటున్నారు. వరి క్వింటాలు రూ.1600 లేదా రూ.1700 అమ్ముకుంటే నేడు రూ.2300 పైగా దళారులు అమ్ముతున్నారు. మిరప రూ.150 రైతు అమ్మితే రూ.220 దళారులు అమ్ముతున్నారు. అదే విధంగా పత్తి, వేరుశనగ, ఆముదం మొదలగు పంటల రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారు. జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి కావాలంటే సాగునీటి వనరులు పెంచాలి. హగరి నది పరిధిలో రిజర్వాయర్లు నిర్మించాలి. హంద్రీ నీవా ద్వారా లిఫ్టులు ఏర్పాటు చేసి చెరువులు నింపాలి. పంట కాలువలు ఏర్పాటు చేయాలి. తుంగభద్ర నది పొడవునా రిజర్వాయర్లు ఏర్పాటు చేసి లిఫ్టుల ద్వారా నీరు నింపాలి. గాజులదిన్నె, సుంకేసుల సామర్థ్యం పెంచాలి. తుంగభద్ర నది నుంచి మన వాటా నీటిని రాబట్టుకోవాలి. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలి. ఉల్లి గోదాములు, టమోటా శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. కౌలు రైతులను గుర్తించి వారందరికీ రుణాలు ఇవ్వాలి. విత్తనాలు, ఎరువులు ప్రభుత్వమే సరఫరా చేయాలి. కరువు బారిన పడిన ప్రతి ఎకరాకూ రూ.10 వేల నష్టపరిహారం చెల్లించాలి. కౌలు రైతుకు నష్టపరిహారాన్ని అందించాలి. జిల్లాలోని దేవాలయాల భూములు ప్రభుత్వమే కౌలు నిర్ణయించి చిన్న, సన్న కారు రైతులకు కౌలుకు ఇవ్వాలి.





ఓర్వకల్ పారిశ్రామిక వాడ

అభివృద్ధికి బాట

- ఎల్ఎల్సి ద్వారా 35 వేల ఎకరాలు నీటి విడుదల
- కేజీబీవీ గురుకుల విద్యాలయాల కు ప్రతిపాదనలు
- జిల్లాను అగ్రస్థానంలో పెట్టడమే లక్ష్యం - కలెక్టర్ పి.రంజిత్ బాష

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక రంగ అభివృద్ధిలో భాగంగా ఓర్వకల్లు పారిశ్రామిక వాడలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై స్పష్టమైన ప్రకటన చేయడం ఎంతో శుభ పరిణామమని పేర్కొన్నారు. ఇక్కడ స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఎల్ఎల్సి ద్వారా రాబోయే ఖరీఫ్ సీజన్‌లోని పంటలకు 35 వేల ఎకరాలకు సాగునీటి విడుదల చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కలెక్టర్ పి.రంజిత్ బాష ప్రజాశక్తితో పలు అంశాలపై ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఓర్వకల్ పారిశ్రామిక వాడలో పారిశ్రామిక నేతలు ముందుకు వచ్చి పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ పారిశ్రామిక వాడకు ముచ్చుమర్రి నుంచి నీటిని తరలించేందుకుగాను ప్రాజెక్టు గతంలో చేపట్టారన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.44 కోట్లకు పైగా అవసరం ఉంటుందని ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు వెల్లడించారు. విమానాశ్రయంలో కూడా నైట్ ల్యాండింగ్‌తోపాటు రన్‌వే అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులను కూడా ఖర్చు చేసేందుకు జడ్‌పి నుంచి లేదా ప్రభుత్వం ద్వారా నిధులను రాబట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెలాఖరులోగా గ్రామాల్లో క్షేత్రస్థాయి బృందాలు పరిశీలించి అన్ని పంచాయతీలకూ సంబంధించిన పారిశుధ్యం, తాగునీటి సమస్య వంటి వాటిపై నివేదికను సమర్పిస్తారన్నారు. ఇటీవల కాలంలో కెజిబివి, గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల డిమాండ్ పెరిగిందన్నారు. తాత్కాలికంగా సీట్ల సంఖ్య పెంచుకున్న కొంత సమస్య ఏర్పడుతుందని, అందుకే కొత్తగా కెజిబివి, గురుకుల విద్యాలయాల ఏర్పాటుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం తయారీని ఇంకా ఆరు బయటనే చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు గ్యాస్ కనెక్షన్లు కూడా ఇచ్చేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. కర్నూలు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజా సమస్యలపై ఎస్పీ స్పెషల్ మార్క్

- అనతి కాలంలోనే చర్యలు
- నేరుగా సమస్యాత్మక ప్రాంతాలను సందర్శన
- 10 గంటల్లోనే కిడ్నాప్ కేసు ఛేదన

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

నూతనంగా జిల్లా ఎస్పీ బాధ్యతలు చేపట్టిన జి.బిందు మాధవ్ అనతి కాలంలోనే తన ప్రత్యేక ముద్రను జిల్లాపై వేస్తున్నారు. తనదైన శైలిలో విధులను చేపడుతూ ప్రజల ముందుకు దగ్గరవుతున్నారు. విధుల్లో చేరి నెలరోజులు కూడా కాకముందే హత్యకు గురైన దళితుల కుటుంబాన్ని సందర్శిస్తూ బాధితుల భద్రతకు బాసటగా ఉంటూ ధైర్యాన్ని కల్పించారు. ఇటీవల ఆదోని మండలం, నాగనాథనహళ్ళిలో పెత్తందార్ల చేతుల్లో హత్యకు గురైన దళిత మహిళ గుండమ్మ కుటుంబాన్ని నేరుగా సందర్శించి వారిలో ధైర్యాన్ని నింపారు. వారి కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల ప్రభుత్వ సహాయ సహకారాలను త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఇదే కాకుండా వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డి పల్లె హత్య ఘటన కేసులో బాధితుల కుటుంబాన్ని పరామర్శించారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రజల్లో మరింత విశ్వాసాన్ని నింపేలా గూడూరు బంగారు వ్యాపారి కిడ్నాప్ కేసులో ప్రత్యేక చొరవ తీసుకొని ఛేధించారు. దీని కోసం ఆరు ప్రత్యేక బృందాలను నియమించి కిడ్నాపర్లను ప్రత్యేక సాంకేతిక వ్యవస్థను ఉపయోగించి కేవలం 10 గంటల్లో దొంగలను అరెస్టు చేయించారు. ఇది ఎస్పీ పనితీరుకు అద్దం పట్టింది. ఇదిలా ఉండగా తన ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రత్యేక కృషిలో వచ్చిన ఖ్యాతిని ఆయన తన కిందిస్థాయి సిబ్బందికే అంకితం చేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. తన దృష్టికి వచ్చే సమస్యలపైన ఎప్పటికప్పుడు నేరుగానే స్పందిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా కర్నూలు, ఆదోని, పత్తికొండతోపాటు మరికొన్ని ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టిని సారించి చర్యలకు ఉపక్రమించారు. మహిళలు, దళితులు, మైనార్టీలపై జరిగే నేరాల పట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాల రవాణా, వ్యాపారం విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన బాధ్యతలు చేపట్టిన తొలి రోజే వెల్లడించిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా ప్రజలు పోగొట్టుకున్న సెల్ఫోన్లను రికవరీ చేయడంలోనూ దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. ఇవే కాకుండా సైబర్ నేరాలలో కోల్పోయిన బాధితుల సొమ్మును కూడా రికవరీ అయిన సొమ్మును కూడా బాధితులకు ఇప్పించే ఏర్పాట్లను కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో చోటు చేసుకుంటున్నా నేరాల పట్ల పోలీసు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నేరులను అరికట్టేందుకు అవసరమైన చర్యలను చేపడుతున్నట్లు తెలుస్తోంది. బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే విధుల్లో తన నేర్పును ప్రదర్శిస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్నారు.

జిల్లాలో పోలీసు వ్యవస్థ ఇలా..

కర్నూలు జిల్లాలో పోలీసు భద్రత వ్యవస్థ ఇలా ఉంది. జిల్లాలో కర్నూలు నగరం, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్ డివిజన్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో 43 పోలీసు స్టేషన్లు ఉండగా 27 ఫ్యాక్షన్, 108 సమస్యాత్మక గ్రామాలు ఉన్నాయి. 1700 మంది రౌడీషీటర్లు ఉన్నారు.



44 ఏళ్ల ప్రజాశక్తి...

మొదటి పేజీ తరువాయి...

నిలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు, కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికలు పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసినా వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి ముందు వరుసలో నిలుస్తోంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందుతుంది. 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రవ్యాప్తంగా 10 ఎడిషన్లతో మిగతా పత్రికలకు ధీటుగా పోటీలో నిలబడింది. కర్నూలు జిల్లాలో సమస్యలు, ప్రజాసమస్యలు వెలికితీయడం, ప్రజా పోరాటాలను రూపొందించడంలో ప్రజాశక్తి తనదైన పాత్ర పోషించింది. 1998లో మొదటిసారి కర్నూలులో పిసి సెంటర్‌ను ఏర్పాటు చేశారు. విజయవాడ ప్రచురణ కేంద్రంగా ఉండే ఈ పిసి సెంటర్‌కు కర్నూలు జిల్లాతోపాటు అనంతపురం, కడప జిల్లాల వార్తలు వచ్చేవి. 2003లో కర్నూలులోనే ఎడిషన్ ప్రారంభమై స్థానిక వార్తలకు, స్థానిక ఉద్యమాలకు ప్రాధాన్యమిచ్చేలా 8 పేజీలతో జిల్లా ప్రత్యేక సంచికను తీసుకొచ్చింది. కర్నూలు, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలకు కర్నూలులో ఉండే ప్రచురణ కేంద్రం ద్వారానే ప్రజాశక్తి దినపత్రికలు వెళ్లేవి. 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణలో ప్రజాశక్తి స్థానంలో 'నవతెలంగాణ' ఏర్పడడంతో కర్నూలులో ఉన్న ప్రజాశక్తి ప్రచురణ కేంద్రం అనంతపురం, కర్నూలు జిల్లాలకు పత్రికలను పంపేది. అన్ని వర్గాల ప్రజల అండతో విస్తరణలో తనదైన ముద్ర వేసుకున్న ప్రజాశక్తి 2017లో అనంతపురంలో కూడా ప్రచురణ కేంద్రం ఏర్పాటవడంతో ప్రస్తుతం కర్నూలులో ఉన్న ప్రచురణ కేంద్రం కర్నూలు జిల్లాకు ప్రచురణ కేంద్రంగా మారింది. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, యువజనులు, మహిళలు ఇలా అన్ని వర్గాలకు ప్రత్యామ్నాయ మీడియాగా ప్రజాశక్తి నిలుస్తోంది. గతంలో కేవలం పట్టణ ప్రాంతాలు, జిల్లా ప్రాంతాలకే పరిమితమైన పత్రిక మారుమూల గ్రామాలకు కూడా వెళుతోంది. జిల్లాలోని 54 మండలాలకు ప్రజాశక్తి వెళుతోంది. వ్యాపార ధోరణికి భిన్నంగా ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యాన్ని రగిల్చే పాత్ర పోషిస్తోంది. వార్తలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ప్రజాశక్తి ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో కరువు ఏర్పడినప్పుడు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసి పేదల ఆకలితీర్చింది. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించింది. 2009లో వచ్చిన వరదల సందర్భంగా కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వైద్యశిబిరాలు నిర్వహించింది. సర్వంకోల్పోయిన వారికి స్టౌలు, వంటపాత్రలు, దుస్తులు పంపిణీ చేసింది. శ్రమదానం చేసి కర్నూలు ఓల్డ్‌టౌన్‌లో బురదమట్టిని, చెత్తాచెదారంను తొలిగించింది. వివిధ సందర్భాల్లో ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక సంచికలు ప్రచురించింది. అవగాహన సదస్సులు నిర్వహించింది. కరోనా మహమ్మారి విస్తరించిన సందర్భంగా ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించింది. అన్నార్థులు, దినసరి కూలీలు తిండిదొరక్క ఇబ్బందులు పడ్డారు. వారి కాలేకడుపులు నింపేందుకు ప్రజాశక్తి సిబ్బంది 15 రోజులు వంటలు చేసి కర్నూలు నగరంలో ప్రధాన కూడళ్లలో ఆహారం అందించారు. రేషన్ కార్డులు లేని కొన్ని కాలనీలను గుర్తించి బియ్యం, పప్పు, మంచినూనె తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.



కరోనా నేపథ్యంలో ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్న ప్రజాశక్తి సిబ్బంది



ప్రజాశక్తి కలర్ ప్రింటింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న అప్పటి కలెక్టర్ ముఖేష్‌కుమార్‌మీన



కర్నూలు ఎడిషన్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న కీర్తిశేషులు నగరూరు సుబ్రమణ్యం

ఎమ్మిగనూరు ప్రిన్స్ వహాబ్ సేవలు భేష్

- సొంత నిధులతోనే సేవలు
- మదర్ థెరిస్సా, హీరో మహేష్ బాబులే ఆదర్శం
- అనాథలకు, పేదలకు, క్రీడాకారులకు పెద్దపీట



ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీకి చెందిన దూదేకులస్థుడు వహాబ్ అలియాస్ ప్రిన్స్ వహాబ్ వ్యాపారం చేస్తూనే సేవలను తన వృత్తిగా భావిస్తాడు. పరులకు సేవ చేయడానికి ఆస్థులు, అంతస్తులు అక్కర్లేదని స్పందించే గుణం ఉంటే చాలని నిరూపించాడు. సొంత లాభం కొంత మానుకొని సేవలు చేస్తూ..



ప్రేమను పంచుతూనే పేద విద్యార్థులకు, అనాథ పిల్లలకు, వృద్ధులకు, క్రీడాకారులకు ఎలా సహాయపడవచ్చో గత 26 సంవత్సరాలుగా చేసి చూపిస్తున్నాడు ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ప్రిన్స్ వహాబ్. "మానవసేవే మాధవ సేవ" అంటే తోటి మానవునికి సేవ చేస్తే ఆ భగవంతునికే సేవ చేసినట్లు అనే మాటలు మనం తరచుగా వింటుంటాం..! అయితే వహాబ్ తన మిత్రులను కలుపుకుంటూ 1998 సంవత్సరంన ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితిని ఏర్పాటు చేసుకొని తను సంపాదించిన డబ్బులతోనే స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని వివిధ బస్టాండ్ సెంటర్, ఇతర ప్రదేశాల్లో ఉండే అభాగ్యులకు, యాచకులకు అన్నదానం, వృద్ధులకు దుస్తులు, మహిళలకు చీరలు, అనాథ పిల్లలకు, విద్యార్థులకు వారికి అవసరమయ్యే వస్తు సామాగ్రి, స్టేషనరీ, క్రీడా వస్తువులు ఇవ్వటం లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. 2009 సంవత్సరాన తుంగభద్ర నది వరదల్లో సర్వం కోల్పోయిన చిన్నకొత్తిలి, పెద్దకొత్తిలి గ్రామాల్లో.. అలాగే పట్టణంలోని చున్నంబట్టీ వీధిలోని పేద కుటుంబాలకు 20 కేజీల బియ్యంతో పాటు పలు రకాల నిత్యావసర సరుకులు, వంట సామాగ్రిని సేవా సమితి ద్వార పంపిణీ చేశారు. క్రీడలంటే ఇష్టపడే వహాబ్ ప్రతి ఏడాది రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నికైన నిరుపేద గ్రామీణ క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందిస్తుంటాడు. వారికి రవాణా ఖర్చుతో పాటు క్రీడా పరికరాలను, దుస్తులను, ఫుట్బాల్ ఆటగాళ్లకు బూట్లు, కిట్లను ఉచితంగా అందించాడు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అండగా నిలుస్తూ పలుమార్లు దాతగా నిలిచారు. పదవ తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదును బహుమతిగా అందిస్తుంటాడు. పెరాలసిస్ వ్యాధితో నడవడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధులకు ఎల్బో హ్యాండిల్ క్రచ్‌తో పాటు నెలకు సరిపడా మందులు, కొంత నగదును సహాయంగా అందించి మానవత్వం (మిగతా 6పేజీలో..)



ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు

సమాజంలో అన్నీ వర్గాల ప్రజా సమస్యలపై ప్రతి అక్షరం ప్రజల పక్షాన నేనున్నానంటూ నిజాలను నిర్భయంగా రాస్తూ దినదినాభివృద్ధి సాధిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్‌డే సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు...

లక్ష్మన్న
ఉపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
కందుకూరు గ్రామం,
కోసిగి మండలం

ఎ. తిక్కయ్య
ఉపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
కందుకూరు గ్రామం,
కోసిగి మండలం

విజయ్ కుమార్
ఉపాధ్యాయులు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దొడ్డిబెలగల్ గ్రామం,
కోసిగి మండలం

విద్యను నేర్పి విజ్ఞానం, వివేకం నింపి నాగరికత నేర్పించి, మన జీవితానికి అర్థం తెలిపి, మనకు విలువను పెంచి మన జీవితంలో మానవత్వపు వెలుగులు నింపేవారే "గురువు"

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు

ప్రతిభ కోచింగ్ సెంటర్

నవోదయ, సైనిక్, మోడల్ స్కూల్, గురుకుల

అడ్రస్ : ఫస్ట్ లైన్ వీవర్స్ కాలనీ, పెద్ద పార్క్ గేట్ ఎదురుగా, ఎమ్మిగనూరు. కర్నూలు జిల్లా.

2023-24 సం. లో నవోదయ పాఠశాలకు ఎంపికైన మా విజయ రత్నం - బోయ కేదార్‌నాథ్, HT No: 1090261
2022-23 సం. లో నవోదయ పాఠశాలకు ఎంపికైన మా ఆణిముత్యం - కురువ చైతన్య కృష్ణ, HT No: 1042191
2023-24 సం. లో సైనిక్ స్కూల్ కు ఎంపికైన మా విజయరత్నం - బోయ కేదార్‌నాథ్, Roll No: 1205030029
2022-23 సం. లో సైనిక్ స్కూల్ కు ఎంపికైన మా ఆణిముత్యం - P. విశ్వమయినాథ్, Reg No: 231810002192

2023 - 24 లో గురుకుల పాఠశాలలో 40 సీట్లు సాధించిన మా విద్యార్థులు

హాస్టల్ వసతి కలదు

9989134745
9390245540

డైరెక్టర్
చెన్నాపురం వెంకటేశులు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు

నేటి తరం గురువులు నిస్వార్థ తరువులు విజ్ఞానాన్ని పంచి అజ్ఞానాన్ని తుంచే సుజ్ఞానులు ఈ గురువులు నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ అల్లువులు.

అధికారంలేని ఉద్యోగులు అందరికీ పేరుకే గురువులు

ఈ సందర్భంగా ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు

కె. సుప్రసాద్
PSHM, MPPS (AA)
పెద్దకడుబూరు

జి. సత్యకరుణావతమ్మ
HM., ZPHS
హనుమాపురం,
పెద్దకడుబూరు మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఇ. వెంకటేష్ గౌడ్
టీచర్, జడ్.పి.హెచ్.ఎస్.,
ముడుమాల గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
టి. రాజేశ్వరి
హెచ్.ఎం., ఎంపిపి స్కూల్,
మారందొడ్డి గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఎం. శంకర్ నాయక్
హెచ్.ఎం., జడ్.పి.హెచ్.ఎస్.
యనగండ్ల గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
సి. సావిత్రి
హెచ్.ఎం., ఎంపిపి స్కూల్,
బూరాన్‌దొడ్డి గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
జె. ప్రకాష్‌రావు
హెచ్.ఎం., ఎం.పి.పి. స్కూల్,
యనగండ్ల గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
సి. గోపాల్ రావు
హెచ్.ఎం., ఎంపిపి స్కూల్,
ఈర్లదిన్నె గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఎం. మధుసూధన్ రెడ్డి
హెచ్.ఎం., ఎం.పి.పి. డిఎన్‌టి స్కూల్,
యనగండ్ల గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
జి. లక్ష్మన్న
హెచ్.ఎం., ఎంపియూపి స్కూల్,
కె. సింగవరం గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఎ. రబియా బేగం
హెచ్.ఎం., ఎంపిపి స్కూల్,
పలదొడ్డి గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
కె. ధనుంజయ
హెచ్.ఎం., ఎంపిపి స్పెషల్ స్కూల్,
కొత్తకోట గ్రామం,
సి.బెళగల్ మండలం


ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
జె. సుధారాణి
హెచ్.ఎం., ఎంపిపి స్పెషల్ స్కూల్,
ముడుమాల గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఎన్. సుమలత
హెచ్.ఎం., ఎంపిపి రెగ్యులర్ స్కూల్,
కొత్తకోట గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
వై. రోసిమేరి
హెచ్.ఎం., ఎంపిపి రెగ్యులర్ స్కూల్,
ముడుమాల గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
జె. మాబున్ని
హెచ్.ఎం., జడ్.పి.హెచ్.ఎస్.,
ముడుమాల గ్రామం,
సి.బెళగల్ మండలం

కర్నూలు ప్రసిద్ధిగాంచిన ప్రాంతం



- ఆచార్య ఎస్.మన్సూర్ రహ్మాన్
సామజిక - ఆర్థిక విశ్లేషకులు, మానవశక్తి
పరిశోధన అండ్ అభివృద్ధి కేంద్రం, కర్నూలు,
ఆంధ్ర ప్రదేశ్
drmansoors@gmail.com
9441067984

కర్నూలు జిల్లా దక్షిణ భారతదేశంలోనే ఒక చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రాంతం. 1953 నాటికీ వైశాల్యంలో మొదటి స్థానంలో ఉండి 1970లో జరిగిన ప్రకాశం జిల్లా ఏర్పాటుతో రాష్ట్రంలో రెండో స్థానానికి మారింది. దేశంలో 10వ విశాలమయిన జిల్లాగా ఉండేది. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఈ జిల్లాలోని సగం కంటే ఎక్కువ భాగంతో నంద్యాల జిల్లాను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా విస్తీర్ణం 7,980 చదరపు కిలోమీటర్లు. ఇది నంద్యాల జిల్లా విస్తీర్ణం కంటే తక్కువ. బహుశా దేశంలో ఇంకెక్కడా ఈ విధమైన, అశాస్త్రీయమైన విభజన జరిగి ఉండదు. 2022కు ముందు కర్నూలు జిల్లా జనాభా విషయంలో 'లిబేరియా దేశ' జనాభాకు సమానం. అమెరికా దేశపు 'ఒరిగాన్ రాష్ట్ర' జనాభాకు సమానం.

కర్నూలు జిల్లా భౌగోళిక స్వరూపం

1. కర్నూలు జిల్లా సరిహద్దులు

కర్నూలు జిల్లాకు ఉత్తరాన తుంగభద్ర, కృష్ణానదులు, మహబూబ్ నగర్ జిల్లా. దక్షిణాన బళ్లారి జిల్లా. పశ్చిమాన కడప, నంద్యాల, అనంతపురం జిల్లాలు. తూర్పున నంద్యాల జిల్లా సరిహద్దులు ఉన్నాయి.

2. వాతావరణం

కర్నూలు జిల్లాది ఉష్ణ మండల వాతావరణం. వేసవిలో 26 నుంచి 45 డిగ్రీల సెల్సియస్, చలికాలం 12 నుంచి 31 డిగ్రీల సెల్సియస్ నమోదవుతుంది. వార్షిక సరాసరి వర్షపాతం 30 అంగుళాలు (762 మిల్లీమీటర్లు)గా నమోదవుతుంది.

3. నదులు

కర్నూలు జిల్లాలో తుంగభద్ర, హంద్రీ నదులు ప్రధానమైనవి. తుంగభద్ర నదిపై సుంకేసుల ప్రాజెక్ట్, హంద్రీనదిపై గాజులదిన్నె ప్రాజెక్ట్ మాత్రమే కర్నూలు జిల్లాకు మిగిలాయి.

4. సాగు భూమి

జిల్లాలో ఎక్కువ భాగం వ్యవసాయం వర్షాధారిత మెట్ట సాగయినా కెసి కెనాల్ కింద కొంత ప్రాంతం సాగుబడికి వస్తుంది. ఈ కాలువ ఆయకట్టు సింహభాగం నంద్యాల జిల్లాకు వెళ్లిపోయింది. నది పరివాహక ప్రాంతాల్లో వరి పండిస్తున్నారు. స్థూల నీటిపారుదల పంట పొలాలు 97.97 హెక్టార్లు ఉండగా నికర నీటి పారుదల కేవలం 70.62 హెక్టార్లు మాత్రమే.

5. ఖనిజ సంపద

పూర్వం రత్నాలకోట (ప్రస్తుత రామళ్లకోట), జొన్నగిరి గ్రామాల్లో రత్నాలు లభ్యమయ్యేవి. ఖనిజాలు లభ్యమవుతున్న ప్రాంతమంతా నంద్యాలకు వెళ్లిపోవడం వల్ల జిల్లాలో ఖనిజాల లభ్యత తక్కువ.

6. అటవీ సంపద

స్థూలంగా చెప్పాలంటే జిల్లా తూర్పు భాగం మెరుగైన వృక్షసంపదను కలిగి ఉంది. ఆదోని, పెద్దకడబూరుతో కూడిన పశ్చిమాన ముఖ్యంగా వాయువ్య భాగం, ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, హొళగుంద, పత్తికొండ, దేవనకొండ, క్రిష్ణగిరి, వెల్దుర్తి, కోడుమూరు, కల్లూరు మండలాలు ఎడారి ప్రాంతాలను తలపిస్తాయి. వృక్ష సంపద అక్కడక్కడ పరిమిత స్థాయిలో దర్శనం ఇస్తుంది. కర్నూలు జిల్లా పూర్తిగా కోల్పోయిన అడవిని అనుకూలమయిన ప్రాంతాల్లో అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

7. జనాభా

2011 జనగణన ఆధారంగా జిల్లా జనాభా 22.717 లక్షలు.

కర్నూలు జిల్లా రెవెన్యూ వ్యవస్థ స్వరూపం

ప్రస్తుతం కర్నూలు జిల్లాను మూడు రెవెన్యూ డివిజన్లుగా, 26 మండలాలుగా విభజించారు. కర్నూలు మండలాన్ని కర్నూలు (నగర), కర్నూలు (గ్రామీణ) మండలాలుగా విడదీశారు.

ఆదోని డివిజన్ : 1.ఆదోని, 2.కోసిగి, 3.కౌతాళం, 4.గోనెగండ్ల, 5.నందవరం, 6.పెద్దకడబూరు, 7.మంత్రాలయం, 8.ఎమ్మిగనూరు, 9.హొళగుంద

కర్నూలు డివిజన్ : 1.వెల్దుర్తి, 2.ఓర్వకల్లు, 3.కర్నూలు (నగర), 4.కర్నూలు (గ్రామీణం) 5.కల్లూరు, 6.కోడుమూరు, 7.గూడూరు, 8.సి.బెళగల్

పత్తికొండ డివిజన్ : 1.ఆలూరు, 2.ఆస్పరి, 3.క్రిష్ణగిరి, 4.చిప్పగిరి, 5.తుగ్గలి, 6.దేవనకొండ, 7.పత్తికొండ, 8.మద్దికెర (తూర్పు), 9.హాలహర్వి.

కర్నూలు జిల్లాలో రెండు ప్రధాన నగరాలు, 1.కర్నూలు, 2.ఆదోని, రెండు పట్టణాలు 1.ఎమ్మిగనూరు, 4.గూడూరు ఉన్నాయి.

రాజకీయాలు, ప్రజాప్రాతినిధ్యం

కర్నూలు జిల్లాలో 2 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. 1.కర్నూలు, 2.నంద్యాల (పాక్షికం). 8 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. 1.ఆదోని, 2.ఆలూరు, 3.ఎమ్మిగనూరు, 4.కర్నూలు, 5.కోడుమూరు (ఎస్సీ), 6.పత్తికొండ, 7.మంత్రాలయం, 8.పాణ్యం (పాక్షికం) ఉన్నాయి.

స్థానిక నగర పరిపాలన వ్యవస్థలుగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. స్థానిక గ్రామీణ పరిపాలన వ్యవస్థలుగా కర్నూలు జిల్లా పరిషత్, 25 మండల పరిషత్‌లు, 484 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

కర్నూలు జిల్లా ఆర్థిక వ్యవస్థ - తీరుతెన్నులు, వ్యవసాయరంగం

కర్నూలు జిల్లా అత్యంత క్షామ పీడిత ప్రాంతంగా కొన్ని వందల సంవత్సరాల ఆర్థిక చరిత్ర కలిగి ఉంది. కర్నూలు జిల్లా వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ. జిల్లా గణాంకాలను పరిశీలిస్తే వ్యవసాయ రంగం వాటా 36 శాతం, పారిశ్రామిక రంగం వాటా 18 శాతం, సేవారంగం వాటా 46 శాతం ఉంది. ఆదాయాల తీరుకు భిన్నంగా శ్రామికుల వృత్తుల వారి జనాభాను చూడగలం. వ్యవసాయరంగంలో 66 శాతం, వ్యవసాయేతర రంగాల్లో 34 శాతం శ్రామికుల జనాభా ఉండడం జిల్లా ఆర్థిక వ్యవస్థ వెనుకబడిన విషయాన్ని తెలియజేస్తుంది. నంద్యాల జిల్లాకు లభించిన 28 మండలాలు అభివృద్ధి చెందినవి కాగా కర్నూలు జిల్లాకు కేటాయించిన 26 మండలాల్లో కేవలం 8 మాత్రమే అభివద్ధి చెందినవి. 18 మండలాలు అత్యంత వెనుకబడిన క్షామ పీడిత ప్రాంతాలు.

జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులు పరిమితంగా ఉన్నాయి. అవి, కెసి కెనాల్, గాజులదిన్నె ప్రాజెక్ట్, తుంగభద్ర దిగువ కాలువ, ఆలూరు బ్రాంచ్ కాలువ, పత్తికొండ రిజర్వాయర్ మొదలగునవి. పంటల తీరును పరిశీలిస్తే వరి ఉత్పత్తిలో జిల్లా అగ్రస్థానంలో ఉంది. కంది, వేరుశనగ, జొన్నలు, ఇతర ప్రధాన పంటలు. వాణిజ్య పంటలు కూడా ఈ మధ్య గణనీయంగా పెరిగాయి. ఒక సర్వే అంచనా ప్రకారం జిల్లాలో 80 శాతం మంది రైతులు రుణగ్రస్తులుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగా వారు వలస కూలీలుగా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడాన్ని గమనిస్తున్నాం.

పారిశ్రామికాభివృద్ధి - ఓర్వకల్ నోడ్

హైదరాబాద్, బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (HBIC)లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్ నోడ్‌ను మెగా ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారు. ఇది హైదరాబాద్, బెంగళూరు మధ్య ప్రాంతంలోని అనేక తయారీ క్లస్టర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఈ కారిడార్ దక్షిణ భారతదేశంలోని చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ (CBIC), విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (VCIC) అనే రెండు ఇతర ప్రధాన ఆర్థిక కారిడార్ల మధ్య విలువైన అనుసంధానంగా కూడా పనిచేస్తోంది. ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్ 11 గ్రామాల పరిధిలో 10,900 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామికాభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రస్తుత బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఓర్వకల్ నోడ్ పాయింట్‌కు నీరు, రహదారులు, విద్యుత్, రైల్వే లైన్లు, జాతీయ రహదారుల అనుసంధానం ఏర్పాటు చేస్తానని ప్రకటించింది.

ఓర్వకల్ నోడ్ పాయింట్ హైదరాబాద్ నుంచి కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి మీదుగా చెన్నైకి కలిపే ఎన్‌హెచ్40 నుంచి 3 ల్యాండ్ పార్శిళ్లలో సుమారు 4,742 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఈ భూభాగాలు ఒకదానికొకటి దగ్గరగా ఉంటాయి. ప్రత్యేకమైన భౌగోళిక, స్థాన ప్రయోజనాలను కలిగి ఉంటాయి.

అనంతపురం మీదుగా హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కలిపే బ్రాడ్ గేజ్ రైలు మార్గం ప్రధానంగా ఉత్తర-దక్షిణ దిశలో ఎన్‌హెచ్44కు సమాంతరంగా ఉంది. కర్ణాటకలోని హుబ్లీ-ధార్వాడ్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు అనుసంధానించే మరొక రైలు మార్గం సైట్ దక్షిణ భాగానికి దగ్గరగా తూర్పు-పశ్చిమ దిశలో నడుస్తోంది. ప్రాజెక్ట్ సైట్ వ్యూహాత్మకంగా కర్నూలు విమానాశ్రయానికి సమీపంలో ఉంది. రోడ్డు కనెక్టివిటీని ప్రధాన జిల్లా రోడ్లు కాకుండా ఎన్‌హెచ్ 44, ఎన్‌హెచ్ 40, కర్నూలు బైపాస్, ఎస్‌హెచ్31, ఎస్‌హెచ్ 30 ద్వారా అందించబడుతోంది. కృష్ణపట్నం ఓడరేవు తూర్పున 320 కిలోమీటర్ల దూరంలో ఉంది.

OMIHలో కర్నూలు అల్ట్రా మెగా సోలార్ పార్కు ప్రారంభమయినది. జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్ త్వరలో ప్రారంభం కానున్నది. సుగాచి ఇండస్ట్రీస్, మారుతి-సుజికి కంపెనీ, ఫార్మా ఇండస్ట్రీస్, ప్రోమో పాలిప్యాక్, బ్లాక్‌హ్యాక్, వెటర్నరీ ఫార్మా లాంటి 39 పెద్ద కంపెనీలు రానున్నాయి. గట్టుపాడు క్లస్టర్‌లో అనేక పరిశ్రమలు రానున్నాయి.


కర్నూలులో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, తాండ్రపాడులో రైల్వే వ్యాగిన్‌ల మరమ్మతు కర్మాగారం, మీదివేములలో న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, రామళ్లకోట, అంకిరెడ్డిపల్లె తదితర ప్రాంతాల్లో ఖనిజాధార పరిశ్రమలయిన సిమెంట్, ముతక ఇనుము పరిశ్రమలు, ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ క్లస్టర్, ఆస్పరిలో టమోటా క్రష్ యూనిట్, రామళ్లకోట, వెల్దుర్తిలో ఫ్రూట్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు మొదలగు వాటితో పాటు ప్రతిపాదించబడిన రైల్వే లైన్లను సాధించాలి. డబుల్ రైల్వే లైన్ సాధించినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యం. వృద్ధి కేంద్రాలుగా కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, ఓర్వకల్ ఉన్నప్పటికీ పారిశ్రామికీకరణ వేగంగా జరగకపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివక్ష విధానాలే కారణం. జిల్లాలో టిజివి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మాత్రమే ప్రస్తుతం విజయవంతంగా నడుస్తోంది.

కర్నూలు జిల్లా ఆర్థిక వ్యవస్థ - సేవారంగ విస్తరణ

కర్నూలు జిల్లా ఆర్థిక వ్యవస్థపై సేవారంగం ప్రభావం ఎక్కువ. విద్య, వైద్య రంగాలతో పాటు రవాణా రంగం కూడా కీలకపాత్ర నిర్వహిస్తోంది.

ఉన్నత విద్యా కేంద్రంగా కర్నూలు జిల్లా: కర్నూలు జిల్లాను ఒక 'ఎడ్యుకేషనల్ హబ్'గా నిలిపే నాలుగు విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటి (డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్) (2015), రాయలసీమ విశ్వవిద్యాలయం (2007), డాక్టర్ అబ్దుల్‌హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం (2016), క్లస్టర్ విశ్వవిద్యాలయం (2021)తో పాటు కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల (1956), ఉస్మానియా కళాశాల (1947), సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల (1971), కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల (1957), ప్రభుత్వ పురుషుల కళాశాల (1970) ఆదోని, ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల (1962) తదితర ప్రతిష్టాత్మక విద్యాసంస్థలతోపాటు అనేక స్వయం ప్రతిపత్తి విద్యాసంస్థలు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ కళాశాలలు, ఉన్నత విద్యా శిక్షణ కేంద్రాలు కర్నూలు జిల్లా కీర్తిని చాటుతున్నాయి.

వేగంగా విస్తరిస్తున్న వైద్య రంగం : 125 ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పబడిన ప్రభుత్వ సార్వజనిక వైద్యశాల రాష్ట్రానికే తలమానికం. మన రాష్ట్రంతోపాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రజలకు కూడా ఇది



సేవలందిస్తోంది. రాష్ట్ర విభజన హామీల ప్రకారం ఇది ఎయిమ్స్ స్థాయిలో అభివృద్ధి చెందాల్సి ఉంది. ప్రభుత్వ వివక్ష కారణంగా దీని విస్తరణ, అభివృద్ధి కుంటుబడింది. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో రెండు వైద్య కళాశాలలు, ఒక దంత వైద్య కళాశాల ఉన్నాయి. అనేక కార్పొరేట్ వైద్యశాలల రాకతో కర్నూలు నగరం వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. దీనికి తోడు ఫార్మా కళాశాలలు కూడా ఉండడం వల్ల భవిష్యత్తులో ఫార్మా పరిశ్రమలు నెలకొల్పే అవకాశం కనిపిస్తోంది.

వ్యూహాత్మక రవాణా రంగం : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుసంధానం చేసే విధంగా రహదారి వ్యవస్థ, రైల్వే మార్గాలు, విమాన సర్వీసులు ఉన్నాయి. కర్నూలు జిల్లా నాలుగు జాతీయ రహదారులు ఎన్‌హెచ్ 44, ఎన్‌హెచ్40, ఎన్‌హెచ్ 167, ఎన్‌హెచ్ 340లను కలిగి ఉంది. దీనివల్ల హైదరాబాద్, బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నై, సూరత్ ఇండస్ట్రియాల్ కారిడార్‌తో పాటు ప్రతిపాదిత అమరావతి, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్లకు అనుసంధానం చేశారు.

పర్యాటక - ఆతిథ్య రంగపు ఆకర్షణలు : ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యాటక ఆకర్షణలు, దేవాలయాలు, అటవీ ప్రాంతం చాలావరకు నంద్యాల జిల్లాలో భాగమైనవి. మిగిలిన కొండారెడ్డి బురుజు, గోల్ గుమ్మజ్, జగన్నాథ గట్టు, మంత్రాలయం, కాల్వబుగ్గ, రాతివనాలు, జామియా మసీదు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఆతిథ్య రంగానికి కర్నూలు పెట్టింది పేరుగా మారింది. వినోద పరిశ్రమ కూడా ఇక్కడ విస్తరిస్తోంది. వీటితో పాటు రియల్ ఎస్టేట్ రంగం, సమాచార వ్యవస్థ, ప్రభుత్వ సేవలు, వాణిజ్య రంగం, విత్త రంగ విస్తరణలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

అవకాశవాద రాజకీయాల కారణంగా చేజారుతున్న సువర్ణ అవకాశాలు - దోపిడీకి గురవుతున్న వనరులు

జిల్లా అభివృద్ధికి చొరవచూపని స్వార్థపరులైన రాజకీయ నాయకుల వల్ల, కర్నూలు జిల్లా కొన్ని దశాబ్దాలుగా సుభిక్షంగా వనరులుండి కూడా వెనుకబడిన జిల్లాగా నమోదు కావడం కఠిన వాస్తవం. **అందుకు కొన్ని ఉదాహరణలు** 1952లో కృష్ణా - పెన్నా ప్రాజెక్టు, 1956లో రాజధాని, 2004 - 2019 మధ్య కాలంలో పదుల సంఖ్యలో ప్రాంతీయ కార్యాలయాలు అనంతపురం, చిత్తూరు, కడపలకు తరలి పోయాయి. 2014లో ఎయిమ్స్‌ను మంగళగిరికి తరలించుకు పోయారు. క్షామ పరిస్థితుల కారణంగా వందల సంఖ్యలో గ్రామాలు ఖాళీ అయి ఇక్కడి రైతులు కూలీలుగా ఇతర జిల్లాలకు వలస వెళు తున్నారు. చదువుకున్న నిరుద్యోగులు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లి పోతున్నారు. ఇక్కడి సంపన్నులు మూలధనాన్ని మహానగరాల వైపునకు తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాగా నమోదయింది. ఈ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గ్రాంట్ నిధి' ఇవ్వనున్నట్లు ప్రకటించింది. సామాజిక-ఆర్థిక సర్వే 2022-23 ప్రకారం కర్నూలు జిల్లాలో ప్రతి లక్ష జనాభాలో దాదాపు 9,400 మంది పేదలున్నట్లు 'బహుమితీయ పేదరిక సూచిక' (MPI) తెలియజేస్తోంది. అంటే దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న వారిలో అధిక శాతం మంది నిరుపేదలు, ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలను పొందలేకపోతున్నారు. మొత్తం జిల్లాల్లో కర్నూలు అట్టడుగు స్థాయికి నమోదవడం ఇదే మొదటిసారి.

ఎమ్మిగనూరు ప్రిన్స్ వహాబ్ సేవలు భేష్

(4వ పేజీ తరువాయి..) చాటుకున్నాడు. పట్టణంలోని 21వ వార్డులోని ఓ మహిళ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తూ కళ్ళు తిరిగి స్పృహ కోల్పోయి మూర్చ వ్యాధితో పడిపోయింది. వెంటనే వారి తల్లిదండ్రులకు, బంధువులకు సమాచారం అందించి ఆటోలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించడమే కాకుండా ఆమెకు చికిత్స జరిపించి అనంతరం ఇంటికి చేర్పించి గొప్ప మనసును చాటుకున్నాడు వహాబ్. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు సాధించిన ఓ నిరుపేద సూక్ష్మ కళాకారుడికి ఆర్థిక సహాయం అందించారు. దేశ నాయకుల పుట్టినరోజు నాడు, ప్రముఖ పండుగల రోజున అనాథ పిల్లలకు అనేక సార్లు అన్నదానం నిర్వహించారు. నిత్యావసర సరుకులు ఇచ్చేవారు. వారి చదువుకు కావాల్సిన మెటీరియల్స్‌ను అందిస్తుంటారు. కరోన విపత్కర సమయంలో పిల్లలకు మాస్కులను పంపిణీ చేశారు. ఇంత గొప్ప మనసున్న వహాబ్ ఎంతో మందికి ఆదర్శనీయం అనుసరణీయం. ప్రత్యేక అవసరాలు గల మూగ, చెవిటి, అంధ పిల్లలును చూస్తేనే మనకెందుకులే అనుకుంటున్న ప్రస్తుత రోజుల్లో వహాబ్ తమ పాఠశాలకు స్వయంగా వచ్చి పిల్లలకు ఆట వస్తువులు, బొమ్మలు, నోటు పుస్తకాలు, పలకలను ఉచితంగా అందజేస్తుంటారు. అన్నార్తులకు ఆహార పొట్లాలు పంచడం, వృద్ధులకు, పేదలకు దుస్తులు పంపిణీ చేయడంలాంటి కార్యక్రమాలు చేపడతారు. నీరుపేద మహిళలకు మినీ గ్యాస్ స్టవ్‌లు అందించడం ఈయన నైజం. రక్తదానం కార్యక్రమాలు నిర్వహించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అందజేస్తారు. ఇలా పది మందికి సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని వినయంగా చెబుతాడు వహాబ్. 26 ఏళ్లుగా అదే బాటలో ఉన్నా... విరాళాల సేకరణకు, అవార్డులకు దూరం అంటాడు వహాబ్. సంపాదన ముఖ్యం కాదు సాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నది వహాబ్ అభిమతం. ప్రజాసేవలో తనకిష్టమైన సేవా పరులు మానవతావాది మదర్ థెరిస్సాలోని మానవత్వం, హీరో సూపర్ స్టార్ మహేష్ బాబుల దయాగుణమే తనకు ఆదర్శం అన్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు...
మీ శ్రేయోభిలాషులు
పెద్దకడుబూరు మండల ప్రజలు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు...
మీ.... శ్రేయోభిలాషి
పెద్దకడుబూరు మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలిచి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషులు, కోసిగి మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు...
మంత్రాలయం నియోజకవర్గ ప్రజలకు, రైతులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్యదినోత్సవం మరియు ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు...
మీ శ్రేయోభిలాషులు
పెద్దకడుబూరు మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
శ్రీ ఆర్.పురుషోత్తంరెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి
శ్రీ రాంమోహన్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పెద్దకడుబూరు (మం)
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద ప్రజల గుండెచప్పుడును వినిపిస్తూ నిజాలను నిర్భయంగా రాస్తున్నప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
బి. అల్లయ్య, వైసిపి నాయకులు, కమ్మలదిన్నె గ్రామం, పెద్దకడుబూరు.

శ్రీ ఎన్. రఘువేంద్రరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మంత్రాలయం
శ్రీ నరవ రమాకాంత్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర రైతువిభాగం అధికార ప్రతినిధి
శ్రీ బసలదొడ్డి ఈరన్న, టిడిపి మండల కన్వీనర్ పెద్దకడుబూరు
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద ప్రజల గుండెచప్పుడును వినిపిస్తూ నిజాలను నిర్భయంగా రాస్తున్నప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
నాగేంద్ర, టిడిపి నాయకులు, కమ్మలదిన్నె గ్రామం, పెద్దకడుబూరు.

శ్రీ నరవ రమాకాంత్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర రైతువిభాగం అధికార ప్రతినిధి
శ్రీ నరవ శశి రేఖ, మాజీ ఎంపిపి, పెద్దకడుబూరు
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద ప్రజల గుండెచప్పుడును వినిపిస్తూ నిజాలను నిర్భయంగా రాస్తున్నప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
గుమ్మల స్వామిరాజు, జిల్లా పరిషత్ ఉన్నపాఠశాల, ఎస్ఎంసి చైర్మన్, పెద్దకడుబూరు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
శ్రీ నరవ రమాకాంత్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర రైతువిభాగం అధికార ప్రతినిధి
శ్రీ నరవ శశి రేఖ, మాజీ ఎంపిపి, పెద్దకడుబూరు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద ప్రజల గుండెచప్పుడును వినిపిస్తూ నిజాలను నిర్భయంగా రాస్తున్నప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
బొగ్గుల సుధాకర్, ఐటిడిపి, పెద్దకడుబూరు
బొగ్గుల సందీప్, ఐటిడిపి, పెద్దకడుబూరు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
జి. మునిస్వామి
హెచ్.ఎం., ఎంపిపి మెయిన్ స్కూల్, పాలకల్ గ్రామం, సి.బెళగల్ మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఎం. రామ
హెచ్.ఎం., జడ్.పి.హెచ్.ఎస్., పాలకల్ గ్రామం, సి.బెళగల్ మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఎం. నరసింహులు
హెచ్.ఎం., ఎంపియుపి స్కూల్, గొల్లదొడ్డి గ్రామం, సి.బెళగల్ మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
పి. రాధమ్మ హెచ్.ఎం., వసంతకుమారి టీచర్, ఎంపిపి బిసి స్కూల్, పాలకల్ గ్రామం, సి.బెళగల్ మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఎం. నాగేశ్వరరావు
హెచ్.ఎం., ఎంపిపి బిసి స్కూల్, కంబదహాల్ గ్రామం, సి.బెళగల్ మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
కె. భూపాల్ నాయుడు
హెచ్.ఎం., ఎంపిపి న్యూ స్కూల్, సంగాల గ్రామం, సి.బెళగల్ మండలం.

44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సమాజంలో అన్నీ వర్గాల ప్రజా సమస్యలపై ప్రతి అక్షరం ప్రజల పక్షాన నేనున్నానంటూ నిజాలను నిర్భయంగా రాస్తూ దినదినాభివృద్ధి సాధిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు, రైతులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
ఇట్లు
సెబ్ కార్యాలయం, ఎమ్మిగనూరు.

Mahatma Gandhi National Rural Employment Guarantee Act
Mahatma Gandhi NREGA
Ministry of Rural Development, Govt. of India
ప్రజాశక్తి కి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలిచి 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
మహాత్మాగాంధీ జాతియ గ్రామీణ ఉపాధి హామి పథకం, ఎమ్మిగనూరు. మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
అభ్యుదయ భావజాలంతో.. వ్యవస్థ మార్పే లక్ష్యంగా గత 44 సంవత్సరాలుగా తెలుగు ప్రజలకు చేరువై 44వ వసంతంలో ప్రజాశక్తి అడుగు పెడుతున్న సందర్భంగా పత్రికా సిబ్బందికి, పాఠకలోకానికి వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసూ.....
మీ శ్రేయోభిలాషులు
ఎమ్మిగనూరు పట్టణ ప్రజలు

మా విద్యార్థులకు నీట్, జేఈఈ మెయిన్స్‌లో సీట్ల సాధనే లక్ష్యం

- కార్పొరేట్ స్థాయికి మించి వైష్ణవి అకాడమీలో ఇంటర్ విద్య - వైష్ణవి అకాడమీ చైర్మన్ జి విష్ణు ప్రభు



ప్రజాశక్తి ఎమ్మిగనూరు

వైష్ణవి అకాడమీ విద్యార్థులకు నీట్, జేఈఈ మెయిన్స్‌లో సీట్లు సాధనే తమ లక్ష్యమని వైష్ణవి అకాడమీ చైర్మన్ జి విష్ణు ప్రభు పేర్కొన్నారు. తమ అకాడమీ గడిగే డాకప్ప శాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ తమ తల్లిదండ్రులు జీడి లింగప్ప సత్య సిరి మంచి ఆశయాలతో నెలకొల్పారని వారి సూచనలతో తమ విద్యా సంస్థలు ఉన్నతంగా ఎదగడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు 'ప్రజాశక్తి'తో ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మొట్ట మొదటి సారిగా కళాశాలలో ఇంటర్‌తో పాటు నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్షలు మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా అతి తక్కువ ఫీజుతో అందించాలని 2023-24 విద్యా సంవత్సరంలో నిర్ణయం తీసుకొని ముందుకు పోతున్నామన్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం ఇతర ప్రాంత ప్రజలకు మీ పిల్లలను నీట్, జెఈఈ అడ్వాన్స్ సీటు తెప్పించుకోవడం కోసం విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు పంపాల్సిన అవసరం లేదని, అక్కడ కాలేజీల కంటే నాణ్యమైన విద్య, అన్ని రకాల సదుపాయాలతో విద్యను అందిస్తున్నామన్నారు. తమ కళాశాలలో కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఏసీ క్యాంపస్‌ను, డిజిటల్ బోర్డులను ఆధునిక హంగులతో కూడిన సదుపాయాలతో క్లాస్ రూమ్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులకు అనుకూలమైన వార్షిక ఫీజును వసూలు చేస్తున్నామన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో కూడిన పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అలాగే విద్యార్థుల కోసం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే బాలికలకు, బాలురకు ప్రత్యేక హాస్టళ్లను వేరువేరుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మధ్య తరగతి అంత కంటే తక్కువ ఆదాయం ఉన్న తల్లిదండ్రులకు తమ పిల్లలకు మంచి చదువులు చదివించాలని ఆశయం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితి బాగా లేని వారి కోసం తక్కువ ఫీజులతో ఇంటర్ విద్యతోపాటు నీట్, జేఈఈ అడ్వాన్స్ కోసం తీసుకొచ్చామన్నారు. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, కర్నూల్ లాంటి చోట ఎలాంటి విద్యా బోధన అందిస్తున్నారో అక్కడ లోపాలను గుర్తించి అంతకంటే ఎక్కువ నాణ్యమైన విద్యతో ముందుకు పోతున్నామన్నారు. విద్యార్థులను చదివించే యంత్రంగా వారు చదివే చదువులో ఎలాంటి లోపాలు ఉన్నాయో వాటిని ఎలా అధిగమించాలో






అనేది నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. తమ కళాశాల విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి ప్రతి విద్యార్థికి డాష్ బోర్డు అనే విధానం తీసుకొచ్చామని, విద్యార్థికి బోధించిన చదువులో ఎంత వరకు అర్థమైంది, విద్యార్థికి, అధ్యాపకునికి రోజు వారాంతపు సమీక్షించి వెనుకబడిన వారిని ఎలా అధిగమించాలో కృషి చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. తమ బోధనలో విద్యార్థుల వెనుకబాటుతనాన్ని విద్యార్థులు అధ్యాపకులు నిరంతర సమీక్షలు చేస్తూ మరింత మెరుగైన విద్యను అందించాలని లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. మొదటి సంవత్సరంలో తమ విద్యార్థులు పట్టణంలో ఎంపీసీ, బైపీసీ ఫలితాల్లో పట్టణ టాపర్లుగా నిలవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఎంపీసీకి చెందిన సి విగ్నేష్ 470 మార్కులకు గాను 466 మార్కులు, అలాగే బైపిసికి చెందిన కె సౌభాగ్య 440 మార్కులకు మిగితా 9వ. పేజీలో.....











కర్నూలు జిల్లా చరిత్ర - సంస్కృతి



- డాక్టర్ బడేసాహెబ్, చరిత్ర అధ్యాపకులు

ఇహెచ్ కార్ పేర్కొన్నట్లు చరిత్ర అనగా గతానికి వర్తమానానికి మధ్యలో ఏడతెగని సంభాషణ చరిత్ర. ఎలా జీవించాలో, భవిష్యత్తులో ఎలా ఉండాలో తెలుసుకోవడమే చరిత్ర. చరిత్రను అధ్యయనం చేయడం వల్ల ప్రజల కష్టసుఖాలను, సంస్కృతిని, సాంప్రదాయాలను తెలుసుకోవడానికి వీలు కలుగుతుంది. చరిత్రను శాస్త్రీయంగా అధ్యయనం చేయడం వల్ల ఒక వాస్తవమైన చరిత్రను నిర్మించడానికి వీలవుతుంది. చరిత్ర అంటే కల్పిత కథల పుస్తకం కాదు శ్రీశ్రీ అన్నట్లు నైలునది పరివాహక ప్రాంతంలో సామాన్యుని జీవితం వంటిది. తాజ్‌మహల్ రాళ్లు ఎత్తిన కూలీలు ఎవరు..? ప్రభువు ఎక్కిన పల్లకీని మోసిందెవరు..? లాంటి సామాజిక చరిత్రను అధ్యయనం చేయడమే చరిత్ర.

కర్నూలు జిల్లా చరిత్ర

కర్నూలు ప్రాంతం భౌగోళికంగా, నీటి వనరులచే ఖనిజ ప్రాంతాల చేత సమృద్ధిగా ఉండటం వల్ల ఈ ప్రాంతాన్ని అనేకమంది రాజులు పరిపాలించడానికి పోటీపడ్డారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రానికి, కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులు ఉండటం, అనేక నదీనదాలు ఈ ప్రాంతం నుండే కోస్తాకు వెళ్లడం మూలంగా కూడా ఈ ప్రాంతం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

వేలాది సంవత్సరాలుగా కర్నూలు జిల్లా అనేక ప్రముఖ రాజుల వంశాల వారిచే పరిపాలించబడింది. మౌర్య శాతవాహనులు, పల్లవులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కళ్యాణి చాళుక్యులు, యాదవులు, కాకతీయులు, విజయనగర రాజులు, బహుమని సుల్తానులు, బీజాపూర్ సుల్తానులు, గోల్కొండ సుల్తాన్‌లు, మొగలులు, అసఫ్ జాహీల పాలనలో కర్నూలు పరిపాలించబడింది. వీరి కాలం నాటి విశేషాలను తెలుసుకోవడానికి అనేక చారిత్ర ఆధారాలు, పురావస్తు ఆధారాలు అందుబాటులో ఉన్నాయి. స్థానిక పరిపాలకులు కదంబలు, తెలుగు చోళులు, వెలనాటి చోళులు, వెలుగోడు దొరలు, అవుకు దొరలు, కందనవోలు దొరలు, కర్నూలు, బనగానపల్లె నవాబులు, పాలెగాల ఆధిపత్యంలో కూడా కర్నూలు ఉండేది.

ప్రాచీన కాలంలో కర్నూలు ప్రాంతాన్ని నంద చక్రవర్తి పరిపాలించినట్లు శ్రీ చౌడేశ్వరి పురాణం ద్వారా తెలుస్తుంది. ఇందుకు నిదర్శనంగా నందవరం, నంద్యాల, మహానంది, నందికొట్కూరు గ్రామాలు ఉన్నట్లు తెలుస్తుంది. మౌర్యులు నంద సామ్రాజ్యాన్ని కూలదోసి మౌర్య సామ్రాజ్య స్థాపన చేశారు. దీంతో ఈ ప్రాంతం తూర్పు ఆధీనంలోకి వచ్చింది. మౌర్యుల కాలంలో జొన్నగిరి సువర్ణ గిరిగా పిలువబడి దక్షిణ ప్రాంతానికి రాజధానిగా ఉన్నట్లు తెలుస్తుంది. అశోకుడు వేయించి శాసనాలు జొన్నగిరి, మండగిరిలో ఉన్నాయి. దీని ద్వారా కర్నూలు ప్రాంతం మౌర్యుల కాలం నాటికే జన సమృద్ధి గల ప్రాంతాలుగా విలసిల్లినట్లు అర్థమవుతుంది. మౌర్యులు అనంతరం ఆంధ్రదేశాన్ని పరిపాలించిన శాతవాహనుల కాలంలో కర్నూలు కూడా ఒక భాగంగా కలదనే చరిత్రకారుల అభిప్రాయం. నందికొట్కూరు ప్రాంతంలో ఉండే శాతనకోట శాతవాహనుల పేరు మీదుగానే వచ్చిందని పేర్కొంటున్నారు. పల్లవులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కళ్యాణి చాళుక్యులు కర్నూలు ప్రాంతాన్ని పరిపాలించారు. కళ్యాణి చాళుక్యుల రెండవ జగదేక మల్ల క్రీ.శ (1136-55) శాసనాలలో కర్నూలు గురించి ప్రస్తావన ఉంది.

మధ్యయుగంలో యాదవ, కాకతీయ, కొండవీడు రెడ్లు, విజయనగర ప్రభువులు, నంద్యాల ప్రభువులు, అరవీడు ప్రభువులు తదితరులు కర్నూలును పరిపాలించారు. మొగలుల పరిపాలనకు ముందు ఈ ప్రాంతాన్ని గోల్కొండ కుతుబ్ షాహీలు, బీజాపూర్ ఆదిల్ షాహిల పరిపాలనలో కొనసాగింది.

మొగల్ చక్రవర్తి ఔరంగజేబు పరిపాలన కాలంలో ఫూజిదున్ ఖాన్ మొగలుల ప్రతినిధిగా కర్నూలు, నంద్యాల ప్రాంతాలను ఆక్రమించి వాటికి తన కుమారుడు పేరు మీదుగా కర్నూలు నగరానికి ఖామర్ ఖాన్ అని, నంద్యాల ప్రాంతానికి ఘవిపూర్ అని పేరు పెట్టాడు. రాఖా భీమ్ సింగ్‌ను కర్నూలు ప్రతినిధిగా నియమించాడు.

ఆ తర్వాత ఔరంగజేబుల పఠాన్ తెగకు చెందిన దావూద్ ఖాన్ తమ్ముడు ఇబ్రహీం ఖాన్ ఈ ప్రాంతాన్ని పరిపాలించి మతసామరస్యాన్ని పాటించినట్లు తెలుస్తుంది. అసఫ్ జాహీ స్థాపకుడు నిజాం ఉతముల్క్‌కు ఇబ్రహీం ఖాన్ సహాయపడ్డాడు. నిజాం కాలంలో కర్నూలు నవాబులు అలుఫ్‌ఖాన్, హిమ్మత్ బహదూర్ ఖాన్‌లు పరిపాలించారు. అసఫ్‌జాహీ వారసత్వ తగాదాల్లో తలదూర్చిన కర్నూలు నవాబులు, హైదరాబాద్ నిజాంలు నాసర్ జంగ్, ముజఫర్ జంగ్‌లను హత్య చేశారు. దీంతో నిజాం అయిన సలాబత్ సింగ్ కర్నూలుపై దండెత్తి వచ్చి కర్నూలు నవాబులను హతమార్చారు. హిమ్మత్ బహదూర్ ఖాన్ ఇద్దరు కుమారులను హైదరాబాదుకు బందీలుగా తీసుకువెళ్లాడు. కర్నూలు నవాబు పాలన కింద ఉన్న ఎర్రగుంట్ల, రంగాపురం, బేతంచెర్ల ప్రాంతాలను గద్వాల సంస్థానాధిపతికి ఇచ్చాడు. హిమ్మత్ బహదూర్ ఖాన్ తమ్ముడు మున్వర్ ఖాన్ ఆర్కాట్ నుండి వచ్చి. క్రీ.శ 1761లో కర్నూలును ఆక్రమించాడు. కర్నూలు ప్రాంతంపై మహారాష్ట్రలోని మైసూర్ సుల్తాన్‌లు తరచుగా దండెత్తి వచ్చేవారు. హైదర్ అలీ క్రీ.శ 1767లో కర్నూలును, 1768లో కడపను ఆక్రమించాడు. క్రీ.శ 1775-1776లో మరో రెండు సార్లు దండెత్తి వచ్చి కోవెలకుంట్ల, కంభం పాలెగాళ్లను బంధించి అధికారాన్ని సయ్యద్ అలీ రాజాకు అప్పగించాడు. మైసూర్ పులిగా పేరుగాంచిన టిప్పుసుల్తాన్ క్రీ.శ 1786లో ఆదోనిపై దండెత్తి వచ్చి కోటను ధ్వంసం చేశాడు. నాలుగవ మైసూర్ యుద్ధంలో టిప్పు సుల్తాన్ కంపెనీ వారి చేతిలో ఓడిపోయి చనిపోవడంతో మైసూర్‌ను కంపెనీ ఆక్రమించింది. దీంతో రాయలసీమలోని చాలా ప్రాంతాలు కంపెనీ ఆధిపత్యం కిందకు వచ్చాయి. కంపెనీ వారు ఈ ప్రాంతాన్ని బహుమానంగా హైదరాబాద్ నిజాంకు ఇచ్చారు. కానీ లార్డ్ వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతిలో చేరిన నిజాం దత్త మండలాలను అనగా కర్నూలు, కడప, అనంతపురం, బళ్లారి ప్రాంతాలను ఆంగ్లేయులకు ఇచ్చి వేశాడు. దీంతో దత్త

1940లో కొండారెడ్డి బురుజు



మండలాలు ఆంగ్లేయుల ప్రత్యక్ష పాలన క్రిందకి వచ్చాయి. 1799 నుండి 1947 వరకు ఆంగ్లేయుల పాలనలో ఉండిపోయాయి.

కర్నూలు నవాబులు

మొగల్ సామ్రాజ్య పరిపాలన కాలంలో కర్నూలు ప్రాంతాన్ని నవాబులు పరిపాలించారు. దావూద్ ఖాన్ అనే పఠాన్ కర్నూలుకు జాగీర్దార్‌లుగా ప్రకటించారు. అతని తర్వాత వరుసగా ఇబ్రహీం ఖాన్, అలుఫ్ ఖాన్, హిమ్మత్ బహదూర్ ఖాన్‌లు కర్నూల్ జాగీరును పరిపాలించారు. హిమ్మత్ బహదూర్ ఖాన్ బీజాపూర్ సుబేదార్ హిమ్మత్ ఖాన్‌తో సంఘర్షణ పడి ఓడిపోయి నష్టపరిహారాన్ని, బకాయిలను చెల్లించాడు.

మరాఠా సైన్యం ఫతేసింగ్ ఆధ్వర్యంలో చాగలమర్రి, సిరివెళ్ల, నంద్యాలపై దాడి చేసి ఆక్రమించి దోచుకున్నారు. హిమ్మత్ బహదూర్ ఖాన్, హైదరాబాద్ నిజాంలు నాసర్ జంగ్, ముజఫర్ జంగ్‌లను చంపడంలో కీలకపాత్ర పోషించి ఇద్దరు నిజాంల మరణానికి కారణమయ్యారు. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం అయిన సలబత్ జంగ్ కర్నూలుపై దండెత్తి వచ్చి కర్నూలు నవాబు హిమ్మత్ బహదూర్ ఖాన్‌ను ఓడించి చంపాడు. ఆ తర్వాత తమ్ముడు హిమ్మత్ బహదూర్ ఖాన్ ఇంగ్లీష్ వారికి లక్ష రూపాయలు పేష్కషర్షగా చెల్లించడానికి ఒప్పుకున్నాడు. కర్నూలు నవాబు వరుసగా అలుఫ్ ఖాన్, ముజఫర్ ఖాన్‌లు పరిపాలించారు.

ముజఫర్ ఖాన్‌ను కుట్రదారునిగా భావించి చెరసాలలో పెట్టారు. 8 సంవత్సరాల తర్వాత గులాం రసూల్ ఖాన్ క్రీ.శం 1823లో కర్నూలు నవాబ్‌గా వచ్చాడు. పన్నులను అధిక మొత్తంలో వసూలు చేసి సైనిక వ్యవస్థను పటిష్ట పరచడానికి ప్రయత్నించాడు. ఈ చర్యలను గమనించి ఆంగ్లేయుల ప్రభుత్వం గులాం రసూల్ ఖాన్‌పై దండెత్తి వచ్చారు. ఆంగ్లేయుల అధికారి బ్లెయిన్, కల్నల్ స్టీల్ మిలిటరీ సెక్రటరీ సైన్యాన్ని తీసుకొని కర్నూలు నవాబు గులాంపై దాడి చేశారు. గులాం రసూల్ ఖాన్ వీరోచిత పోరాటం చేసిన ఫలితం లేకపోయింది. ఓడిపోయి తిరుచునాపల్లి జైలులో ఉన్నాడు. అక్కడ అతనిని కుట్ర చేసి చంపించారు. కర్నూలు జాగీరును ఆక్రమించి ఆంగ్ల కమిషనర్ ఆధ్వర్యంలో ఉంచారు. కమిషనర్ కర్నూలు జాగీరును క్రీ.శ 1839-1858 వరకు పరిపాలన చేశారు. క్రీ.శ 1858 నుండి కర్నూలు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేశారు.



కర్నూలు ఓల్డ్ సిటీలోని గోల్ గుమ్మజ్

భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న కర్నూలు జిల్లా వాసులు

1. అక్బర్ అలీ (టైలర్) - నేమకల్ గ్రామం. ఆలూరు తాలూకా.
2. అమరావతమ్మ, కర్నూలు సర్దార్ నాగప్ప గారి భార్య.
- నెల్లూరు జైలులో కఠిన కారాగారా శిక్ష అనుభవించారు
3. అంకిరెడ్డి - కోవెలకుంట్ల (స్వాతంత్ర్యం తర్వాత జనతా పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు.)
4. ఎస్ఎంకె బియబాని - కర్నూల్ వాసి. (జెండా సత్యాగ్రహంలో పాల్గొన్నారు.)
5. జంగం చిన్న తిప్పయ్య - చెరుకుచర్ల గ్రామం. నందికొట్కూరు తాలూకా. (రైతులు భూమిశిస్తూ చెల్లించరాదని ఉద్యమం నడిపారు)
6. ఎలుకూరు ఎల్లయ్య - నంద్యాల వాసి
7. గోవింద శెట్టి - ఆదోని
8. గద్దెల ఉబ్బోజి రావు (టైలర్) - కర్నూలు వాసి
9. కేశవరెడ్డి - ఆదోని వాసి
10. అవధం నరసింహ శాస్త్రి - అవుకు
11. లక్ష్మీ దేవమ్మ - నంద్యాల
12. పాలకుర్తి లక్ష్మిరెడ్డి - ఉల్చాల
13. సర్దార్ నాగప్ప - కర్నూల్ వాసి
- 1942-1950 మధ్య రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పని చేశారు
14. జి.రామలింగారెడ్డి - నందికొట్కూరు వాసి
15.హాల్వి సత్యనారాయణ - కౌతాళం
16. శేషాచార్యులు - కర్నూలు
17. షంషీర్ బేగ్- కర్నూల్ (1966-1972 మధ్య ఎంఎల్‌సిగా చేశారు)
18. సుబ్బారత్నమ్మ - నంద్యాల వాసి
19. సుల్తాన్ మొహిద్దిన్ - పాండవగల్లు, ఆదోని వాసి.
20. యాలూరు స్వామి రెడ్డి - బీరవోలు గ్రామ వాసి.
21. తవురానాథ్ - కర్నూల్ వాసి
22. టిజిఎల్ తిమ్మయ్య - తుంబలం ఆదోనివాసి
- 1955లో కోస్గిలో ఎమ్మెల్యే
23. దోర్నాల వెంకట రత్నయ్య - పత్తికొండ వాసి
24. గుర్రం వెంకటరెడ్డి - వెలుగోడు వాసి
- రాయలసీమ భవితం గ్రంథకర్త, కర్నూలు జిల్లా స్వాతంత్ర్య వీరుల అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు
25. బివి సుబ్బారెడ్డి - కోవెలకుంట్ల
- సోవియట్ రష్యాను సందర్శించారు. పివి నరసింహారావు మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు.
26. వెంకట సుబ్బారెడ్డి అలియాస్ గా.మా.గో - భీమునిపాడు కోవెలకుంట్ల వాసి.
- కుల నిర్మూలన కొరకు పోరాటం చేశారు
27. నివర్తి వెంకటసుబ్బయ్య - పత్తికొండ వాసి
28. నేరెళ్ల యదార్థుడు - చిట్యాల చెరువు, ఆళ్లగడ్డ.
- ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరి అరెస్ట్ అయ్యి 08-03-1946 వరకు జైలులో గడిపాడు

పై వారే కాక వందలాదిమంది స్వాతంత్ర్య సమర వీరులు తమ ధన ప్రాణాలను లెక్క చేయక సమరోత్సవాల్లో స్వాతంత్ర సముపార్జన కోసం కృషి చేశారు.

మా విద్యార్థులకు నీట్, జేఈఈ మెయిన్స్‌లో సీట్ల సాధనే లక్ష్యం



7వ. పేజీ తరువాయి.. గాను 432, ఎంపీసీకి చెందిన జి జ్ఞాన ప్రసూన 470 మార్కులకు గాను 464 మార్కులు, ఎంపీసీకి చెందిన జి అజయ్ కుమార్ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి పట్టణ టాపర్లుగా నిలవడం ఆనందదాయకమన్నారు.

నాణ్యమైన విద్యను అందించడమే 'వైష్ణవి' లక్ష్యం : విష్ణు ప్రభు

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే వైష్ణవి అకాడమీ లక్ష్యమని వైష్ణవి అకాడమీ ఛైర్మన్ జి విష్ణు ప్రభు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు నుండి నీట్, జేఈఈ మెయిన్స్ సీట్లు సాధించి ముందుకు పోవడమే తమ లక్ష్యమని తమ వంతుగా పూర్తి సాయి కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మిగనూరు నుండి భవిష్యత్తులో ఏ విద్యార్థి నీట్, జెఈఈ మెయిన్ శిక్షణ కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడ తమ వైష్ణవి అకాడమీలో చేరేంతవరకు తమ లక్ష్యం నిర్దేశించుకుని పని చేస్తున్నామన్నారు.




ఎమ్మిగనూరులో యూనివర్సిటీ స్థాయిలో ఎంబీఏ విద్య



వైష్ణవి ఎంబీఏ కళాశాల భవనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు పట్టణంలో యూనివర్సిటీ స్థాయిలో ఎంబీఏ విద్యను వైష్ణవి విద్యాసంస్థలు అందుబాటులోకి తీసుకువచ్చాయి. పట్టణంలోని సోగనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా మూడు ఎకరాల స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన హంగులతో ఎంబీఏ కళాశాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. తరగతి గదులు ప్రస్తుత ఆధునిక సదుపాయాలతో నిర్మించారు. ఎంబీఏ నందు 40 కోర్సులలో టాప్ 5 కోర్సులు ఎమ్మిగనూరు నందు గల వైష్ణవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ సైన్స్(ఎంబీఏ) కళాశాలలో ఎంబీఏ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సిస్టం మేనేజ్మెంట్, ఎంబీఏ ఫైనాన్స్, ఎంబీఏ మార్కెటింగ్ మేనేజ్మెంట్ కోర్సులు ఉన్నాయి. ప్రస్తుతం వివిధ ఐటీ దిగ్గజ కంపెనీలలో సైతం కోర్సులకు చాలా ప్రాధాన్యత ఉంది. కావున జిల్లాలోని ఈ ప్రాంతంలోని ఎంబీఏ కోర్సు పట్ల అభిరుచి గల వారికి ఈ కళాశాల ఎంతో ఉపయోగపడుతుంది. ఈ కళాశాల యాజమాన్యంకు బెంగళూరులోని దిగ్గజ కంపెనీలతో పరిచయాలు ఉండడంతో తమ కళాశాలలో చదివిన వారికి ప్లేస్మెంట్ ఇప్పించడానికి తోడ్పడుతుంది. అలాగే ఈ కళాశాలలో ఆధునిక సదుపాయాలతో తరగతి గదులతో పాటు హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్ ల్యాబ్, 200 మందితో సమావేశం నిర్వహించే కాన్ఫరెన్స్ హాల్, పది వేల పుస్తకాలతో గ్రంథాలయం, విశాలమైన మైదాన ప్రాంతం, మహిళలకు, పురుషులకు ప్రత్యేకమైన జిమ్ ఫెసిలిటీ ఏర్పాటు చేశారు. తమ కళాశాలకు ఏపి ఐసెట్ వారు విఐఎంవై(VIMY) అనే కళాశాల కోడ్ కేటాయించాలని, అభ్యున్నతి కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వైష్ణవి విద్యా సంస్థల చైర్మన్ జిడి లింగప్ప పిలుపునిచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి లా కోర్సు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు.























ప్రతిదీ పెండింగే.. పారేదెలా..

- ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తేనే ఉపయోగం
- సాగునీటి ప్రాజెక్టులపై పాలకులకు కొరవడిన చిత్తశుద్ధి

గుండ్రేవుల, రాయలసీమ ప్రాజెక్టులకు దీర్ఘకాలిక ప్రణాళిక పెద్ద బడ్జెట్‌తో కూడుకున్నవి. వాటి కంటే ముందుఉన్న ఆయకట్టును స్థిరీకరించుకోవడానికి తక్షణం యుద్ధ ప్రాతిపదికన ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల పెండింగు పనులను పూర్తి చేయాలి. అందులో కర్నూలు జిల్లాకు అత్యంత ప్రయోజనకరంగా ఉన్న తుంగభద్రపై ఆధారపడిన లోలెవల్‌కెనాల్ (ఎల్‌ఎల్‌సి)ని ఆధునీకరించాలి. మిగులు జలాల మీద ఆధారపడిన హంద్రీనీవా ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువలను పూర్తి చేసి చెరువులను నింపే కార్యక్రమం చేయాలి. వేతవతి, హగరి లిఫ్టులను పూర్తి చేయాలి. గాలేరు-నగరి సృజలస్రవంతి (జిఎన్‌ఎస్‌ఎస్) పూర్తిచేస్తే బనకచర్ల రిజర్వాయర్ ద్వారా చిత్తూరు, తిరుపతి జిల్లాలకు గ్రావిటి ద్వారా నీరందించే అవకాశం ఉంది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ (ఎస్‌ఆర్‌బిసి) కు 25వ ప్యాకేజీ వైడనింగ్ పనులు పూర్తి కాలేదు. అది పూర్తయాతే 20 టిఎంసిల నీటిని తీసుకునే అవకాశం ఉంది. తెలుగుగంగ, ఎస్‌ఆర్‌బిసి, సోమశిలకు వెళ్లే కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని అందించే అవకాశం ఉంది. ఎన్‌టిరామారావు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టు పనులలకో కూడా అనేకచోట్ల పనులు పూర్తి కాలేదు.

భవిష్యత్తులో రూ.కోట్లు ఖర్చు చేసి రాయలసీమ ప్రాజెక్టు పూర్తి చేసినా, పోతిరెడ్డిపాడును ఆధునీకరించినా నీటిని వినియోగించడానికి కింద ఆయకట్టుకు నీరందించడానికి, చెరువులు నింపడానికి కాలువల పనులు పూర్తి చేయక పోతే వృథా అయ్యే అవకాశం ఉంది. కాలువలన్నీ పూర్తి చేస్తే రాయలసీమ ప్రాజెక్టుద్వారా మొత్తం ఆయకట్టుకు సాగుకు కావల్సిన నీటిని అందించే అవకాశం ఉంది. కాని ప్రస్తుతం రాయలసీమ ప్రాజెక్టుపై ట్రిబ్యునల్‌లో తెలంగాణా ప్రభుత్వం కేసు వేయడం వల్ల పనులు నిలిచిపోయాయి. రాయలసీమది అలా ఉంటే గుండ్రేవుల కూడా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జాయింట్ ప్రాజెక్టు దీనికి అనేక అడ్డంకులు ఎదురయ్యే అవకాశాలున్నాయి. మనకు కేటాయించిన నీటిని వాడుకోవాలన్నా కొన్ని ఇద్దిరి మధ్య సయోధ్య కుదురాల్సినవి ఉన్నాయి. నీటి వాటాను ఎపికి 69 శాతం, తెలంగాణాలకు 39శాతం కేటాయించాలని కెఆర్‌ఎంబి చెబుతోంది. కాని తెలంగాణ వాళ్లు అదికుదరదు సగం వాటా కావాలంటున్నారు. ఆర్‌డిఎస్‌నుంచి మనకు కేటాయించిన నాలుగు టిఎంసిలను వాడుకోవడానికి ఒక పక్క టెండర్లు పిలిచారు. గజిట్ నోటిఫికేషన్ రాలేదు. లేక పోయినా పరవాలేదు. పనులు చేయవచ్చని ఇరిగేషన్ అధికారులు అంటున్నారు. ఇలాంటి చిక్కు ముడులు , కోట్లు ఖర్చుచేసే ప్రాజెక్టుల పేరు చెప్పి పాలకులు కాలయాపన చేస్తున్నారు. మైనర్ ఇరిగేషన్‌కు తెలుగు రాష్ట్రాలకు 811 టిఎంసిలు కేటాయించారు. ఎపికి 599 టిఎంసిలు మైనర్ఇరిగేషన్‌కు ఇచ్చారు. అందులో మన ఉమ్మడి జిల్లా వాటా ఎంత ఎంత వినియోగిస్తున్నామో లెక్కలు లేవు... ముందుగా అక్కడక్కడా పెండింగులో ఉన్న పనులకు నిధులు కేటాయించి పూర్తి చేస్తే మరింత ఆయకట్టు పెరిగే అవకాశం ఉంది. రాయలసీమ జిల్లాలకు న్యాయం జరిగే అవకాశం ఉంది. ఇన్ని పెండింగు పనులలో ఒక్కో ఏడాది ఒకటి రెండయినా ఎంచుకుని పూర్తి చేస్తే కొన్ని ప్రాంతాలకయినా సమృద్ధిగా నీరందించవచ్చు. స్థానిక ప్రజాప్రతినిధులు , ఇరిగేషన్ అధికారులు వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవల్సిన ఆవశ్యకత ఎంతయినా ఉంది.

మనది టేలాండు స్టేట్ అంటారు. కృష్ణా, తుంగభద్ర నదులు నీళ్లు మనరాష్ట్రం తరువాత నేరుగా సముద్రంలో కలుస్తాయి. నదిపారే చిరవి రాష్ట్రం కావడం వలన ఇరిగేషన్ పరిభాషలో టేలాండు స్టేట్ అంటారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు తరువాత బచావత్ ట్రిబ్యునల్ తీర్పును కొంత మార్పు చేసింది. 40 యేళ్ల నుంచి వరద జలాలను డిసెంట్ ఆర్డర్‌లో లెక్కించి వాటాను నిర్ధారిస్తారు. కృష్ణనదిలో మిగులు వరద జలాలను 75 శాతం లెక్కించి మన రాష్ట్రం వాటాను నిర్ధారించింది బచావత్ ట్రిబ్యునల్, అదే బ్రిజేష్ కుమార్ కమిటీ మాత్రం 65 శాతానికి లెక్కించి ఆంధ్రప్రదేశ్ వాటాను నిర్ధారించింది. దీంతో మనకు నష్టం జరుగుతుంది. దీని వలన టేలాండ్ స్టేక్‌కు నష్టం అనేది నిపుణులు చెబుతున్నారు.

ఇలాంటి చిక్కుముడులు తొలిగిపోవాలంటే ఉన్నవారిలో నిపుణులైన ఇంజనీర్లు, లేదా రిటైర్డు ఇంజనీర్లతో ప్రభుత్వం ఒక కమిటి వేసి అధ్యయనం చేసి ప్రాధాన్యతా క్రమాన్ని ఎంచుకుని పూర్తి చేయాలి. సమస్యలన్నింటినీ పరిష్కరించాలి. అలాంటి చొరవ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి తీసుకోవాలి.

కర్నూలు జిల్లా చుట్టూ నీటి వనరులే. ఎగువన వేదవతి, తుంగభద్ర, దిగువన కృష్ణా, కుందూ నదులతో పాటు హంద్రీ, గాలేరు నదులు కూడా జిల్లాగుండా ప్రవహిస్తాయి. నీటి వనరులు పుష్కలంగా అందుబాటులో ఉన్నప్పటికీ పాలకుల చిత్తశుద్ధి లోపం కర్నూలు జిల్లాను ప్రతియేటా కరువు కాటకాలకు గురి చేస్తోంది. కర్నూలు జిల్లాలో మొత్తం 29,85,418 ఎకరాల సాగుకు అనువైన భూమి ఉంటే ఇందులో సాగునీటి వసతి ఉండే భూములు 8,97,955 ఎకరాలు మాత్రమే. అంటే జిల్లా విస్తీర్ణంలో సాగుకు యోగ్యమైన భూముల్లో 30 శాతం భూమికి మాత్రమే సాగునీటి వసతి ఉంది. మిగిలిన 70 శాతం భూమికి కూడా సాగు నీటిని అందించే అవకాశం ఉన్నప్పటికీ పాలకులు ఆ వైపుగా ఆలోచించడం లేదు. జిల్లాలో ఒక్క ఎకరా కూడా నీటి వసతి లేని మండలాలు, నియోజకవర్గాలు ఉన్నాయంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అవగతమవుతోంది. డోన్ నియోజక వర్గంలో మూడు మండలాలున్నాయి. ఒక్క మండలానికి కూడా సాగు నీటి వసతి లేని పరిస్థితి ఉంది. అలాగే పత్తికొండ, ఆలూరు, పాణ్యం నియోజకవర్గాల్లోనూ పలు మండలాల్లో సాగునీటి వసతి లేని పరిస్థితి ఉంది. ప్రాజెక్టుల కింద స్థిరీకరించిన ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించినా కోడుమూరు నియోజకవర్గంలో దాదాపు అన్ని మండలాలకు సాగునీరు అందే పరిస్థితి ఉంది. తుంగభద్ర దిగువ కాలువ కింద స్థిరీకరించిన ఆయకట్టు ఏటేటా కుచించుకుపోయి ఇప్పుడు కేవలం 20 నుంచి 25 శాతం భూమికి మాత్రమే సాగునీరు అందుతున్న పరిస్థితి ఉంది. ఒక్క కెసి కెనాల్ కింద మాత్రమే స్థిరీకరించిన ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందుతోంది. మిగిలిన అన్ని ప్రాజెక్టులలోనూ 50 శాతం భూమికి కూడా సాగునీరు అందని పరిస్థితి ఉంది. ప్రాజెక్టుల వారీగా తీసుకుంటే జిల్లాలో సాగునీటి పరిస్థితి ఈ కింది విధంగా ఉంది.

(మిగతా వార్త 11వ పేజీలో..)

తుంగభద్ర దిగువ కాలువ

తుంగభద్ర దిగువ కాలువ కింద హాలహర్వి, హోళగుంద, ఆదోని, కౌతాళం, కోసిగి, మంత్రాలయం, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, క్రిష్ణగిరి, సి.బెళగల్, కోడుమూరు, గూడూరు, కల్లూరు, కర్నూలు మండలాల్లో 1,51,134 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉంటే ఇప్పుడు కేవలం 30 లేదా 40 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోంది. దిగువనున్న కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల్లోని మండలాలకు ఒక్క ఎకరాకు కూడా సాగు నీరు అందని పరిస్థితి ఉంది. రాష్ట్ర సరిహద్దులోకి 724 క్యూసెక్కులు వస్తే దిగువ వరకు నీరందే పరిస్థితి ఉన్నా ఎగువన కర్నాటకలో ఏటా జరుగుతున్న జల చౌర్యంతో 300 క్యూసెక్కులకు మించి నీరు రాకపోవడంతో ఎల్‌ఎల్‌సి ఆయకట్టు పూర్తిగా కుంచించుకు పోయింది. తుంగభద్ర డ్యాం నుంచి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వరకు సమాంతర కెనాల్ ద్వారా కానీ, పైప్‌లైన్ ద్వారా కానీ నీటిని తీసుకువస్తే దిగువ కాల్వ కింద ఉండే ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీటిని అందించే పరిస్థితి వస్తుంది.

కెసి కెనాల్ ..

బ్రిటిష్ పాలకుల చొరవతో కడప-కర్నూలు కాలువ (కెసికెనాల్) రూపుదిద్దుకుంది. జిల్లాలోని కర్నూలు, నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు, వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది, నంద్యాల, గోస్పాడు, శిరివెళ్ల, రుద్రవరం, ఆళ్లగడ్డ, చాగలమర్రి, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కోయిలకుంట్ల మండలాల్లో దాదాపు 2,69,956 ఎకరాలకు సాగునీరు అందుతోంది. కెసి కెనాల్‌లో స్థిరీకరించిన ఆయకట్టు 1,73,627 ఎకరాలు. బండి ఆత్మకూరు నుంచి దిగువన కడప వరకు శ్రీశైలం నీటితో సాగయ్యే కెసి ఆయకట్టుకు సమస్య లేకున్నా సుంకేసుల ద్వారా సాగయ్యే 33,000 ఎకరాలకు ప్రతియేటా సాగునీటికి సమస్యనే. సుంకేసులలో నిల్వ సామర్థ్యం లేకపోవడంతో తుంగభద్ర ఎండిపోగానే 0 నుంచి 120 కిమీ దాకా ఉండే



ఆయకట్టు అంతా సంక్షోభంలోకి వెళ్లే పరిస్థితి ఉంది. ఈ ఆయకట్టును పరిరక్షించేందుకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టినా అది పూర్తిస్తాయిలో పని చేయకపోవడంతో కర్నూలు మండలంలోని ఆయకట్టు ముప్పును ఎదుర్కొంటోంది.

గురురాఘవేంద్ర ప్రాజెక్టు

తుంగభద్ర దిగువ కాలువకు 24 టిఎంసిల నీటిని కేటాయిస్తే అవి ఏనాడూ పూర్తిస్థాయిలో రాకపోవడంతో తుంగభద్ర దిగువ కాలువ స్థిరీకరించిన ఆయకట్టుకు ప్రత్యామ్నాయంగా గురురాఘవేంద్ర ప్రాజెక్టును రూపొందించారు. మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాలో దాదాపు 10 ఎత్తిపోతల పథకాలను చేపట్టి 5.37 టిఎంసిల నీటిని తుంగభద్ర నీటిని ఎత్తిపోసి 66 వేల ఎకరాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును రూపొందించారు.

ఎస్‌ఆర్‌బిసి

ఎస్‌ఆర్‌బిసి కింద పాణ్యం, బనగానపల్లె నియోజకవర్గాల్లో 1,55,638 ఎకరాలు స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. 1,36,686 ఎకరాలకు సాగునీరు అందుతోంది. 25వ ప్యాకేజీ దగ్గర వైడనింగ్ పనులు పూర్తికాలేదు. పైనుంచి ఎక్కువ నీటిని వదిలితే కిందికి వెళ్లలేని పరిస్థితి ఉంది.

తెలుగుగంగ ప్రాజెక్టు

కర్నూలు జిల్లాలో తెలుగుగంగ కింద 1,14,500 ఎకరాలు స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. శ్రీశైలం, నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో సాగునీటిని అందిస్తోంది. ఇన్నేళ్లయినా ఇప్పటికీ చాలాచోట్ల పెండింగు పనులు ఉన్నాయి. వాటిని పూర్తి చేస్తే తప్ప అనుకున్న లక్ష్యం నెరవేరని పరిస్థితి.

ఆర్‌డిఎస్ కుడికాలువ

కరువు ప్రాంతంలో చేపట్టే మరో కీలకమైన ప్రాజెక్టు. కోసిగి మండలం బొమ్మలాపురం గ్రామం నుంచి మొదలయ్యే ఈ కెనాల్ మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 40వేల ఎకరాలకు సాగునీటిని అందించేలా ప్రాజెక్టును రూపొందించారు. ఇందుకోసం రూ. రూ.1985 కోట్లతో టెంటర్లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది.అయితే ఇక్కడ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ప్రకారం ఇంకా గజిట్ పబ్లికేషన్ రాలేదు. ఎప్పటికీ వస్తుందో స్పష్టత లేదు. దీనికి హైలెవల్‌లో ఉన్నతాధికారులు చొరవ తీసుకుని పూర్తి చేయాలి.

ప్రతిదీ పెండింగే... పారేదెలా..

గాజులదిన్నె ప్రాజెక్టు

మధ్యతరహా ప్రాజెక్టుగా ఉండే గాజులదిన్నె ప్రాజెక్టు కింద గోనెగండ్ల, కోడుమూరు, క్రిష్ణగిరి, దేవనకొండ మండలాలలో 25,460 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. ఈ ప్రాజెక్టు నీటిని ఎక్కువగా కర్నూలు తాగునీటి అవసరాల కోసం మళ్లిస్తుండడంతో ఇటీవలి కాలంలో గాజులదిన్నె ప్రాజెక్టు కింద ఆయకట్టు నీటిని కేవలం తాగునీటి అవసరాల కోసమే అన్నట్లుగా తయారైంది. ఈ ప్రాజెక్టుతోకి హంద్రీనీవా సుజల స్రవంతి నుంచి 3 టిఎంసిల నీటిని మళ్లిస్తే కర్నూలు, ఎమ్మిగనూరు, కోడుమూరు, డోన్‌లలో తాగునీటి అవసరాలతో పాటు ఈ ప్రాంతం కింద స్థిరీకరించిన ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించవచ్చు. హంద్రీనీవా సుజల స్రవంతికి 110 కిలోమీటర్ల వద్ద తూమును ఏర్పాటు చేసి హంద్రీకి నీటిని వదిలేందుకు ప్రభుత్వం వద్ద రూ.5.14 కోట్ల ప్రతిపాదనలతో నాలుగు టిఎంసిలకు పెంచేందుకు పనులు పూర్తి చేశారు. ఆనకట్ట ఎత్తును పెంచారు. కాని ముంపు బాధితులకు పరిహారం ఇవ్వకపోవడంతో నీటిని ఇంకా నిలువ చేసుకునే పరిస్థితి లేదు.



గుండ్రేవుల రిజర్వాయర్

తుంగభద్ర నదిపై హోస్పేట నుంచి సుంకేసుల దాకా మరో ప్రాజెక్టు లేదు. సుంకేసుల వద్ద బ్యారేజీ ఉన్నా దాని సామర్థ్యం 1.2 టిఎంసిలు మాత్రమే. తుంగభద్ర నదిలో ప్రవాహం తగ్గిపోయినప్పుడంతా కెసి కెనాల్ ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారుతుంది. సుంకేసులకు ఎగువన గుండ్రేవుల వద్ద 20 టిఎంసిల సామర్థ్యంతో ఓ రిజర్వాయర్ నిర్మిస్తే కెసి కెనాల్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడంతో పాటు పశ్చిమ ప్రాంతంలో తాగు, సాగు నీటి సమస్యకు కొంత పరిష్కారం చూపుతుంది.

ఇందుకోసం గత ప్రభుత్వం రూ.2,800 కోట్లతో డిపిఆర్ తయారుచేసి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు సానుకూలత ప్రదర్శిస్తున్నా ఇప్పటిదాకా అడుగు ముందుకు పడకపోవడం ఆందోళన కలిగించే అంశం. అయితే ఇది పక్క రాష్ట్రం తెలంగాణతో ముడిపడి ఉన్న జాయింట్ ప్రాజెక్టు దానికి ఇరురాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉంటేనే ఇది పూర్తయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో తుమ్మిళ్ల, మరో పేరుతో లిఫ్టులు ఏర్పాటు చేసుకుంటున్నారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయి.

హంద్రీనీవా సుజల స్రవంతి

హంద్రీనీవా సుజల స్రవంతికి సర్‌ప్లస్ వాటర్ (మిగులు జలాలు) వాడుతున్నాం. కరువు ప్రాంతం గుండా ప్రవహించే ప్రాజెక్టు. కర్నూలు జిల్లాలో నందికొట్కూరు, పాణ్యం, డోన్, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీటిని అందించేలా కర్నూలు జిల్లాకు ఈ ప్రాజెక్టును రూపొందించారు. 2012లో లాంఛనంగా ఈ ప్రాజెక్టు ప్రారంభమై ఇప్పటికి 11 యేళ్ల అవుతున్నా పంట కాల్వలు పూర్తికాని పరిస్థితి ఉంది. ఈ ప్రాజెక్టు కింద తక్షణం పంట కాల్వలను ఏర్పాటు చేస్తే కరువునివారణకు ఈ ప్రాంతంలో కొంత పరిష్కారం దొరుకుతుంది. అలాగే ఈ కాలువ గుండా ఉండే 106 చెరువులకు నీటిని మళ్లిస్తే ఈ ప్రాంతంలో సాగునీటితో పాటు తాగునీటి సమస్యకూ పరిష్కారం దొరుకుతుంది. చెరువులు నింపాలని ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం మొదటి దశ కింద 68 చెరువులను నింపేందుకు చేపట్టిన పనులు నత్తనడకన నడుస్తున్నాయి. యుద్ధప్రాతిపదికన ఈ చెరువులు పూర్తి కావాల్సి ఉంది. దీని కింద మైక్రోఇరిగేషన్ (సూక్ష్మ సేద్యం) ద్వారా ఆరుతడి పంటలు వేస్తే 1,80,000 ఎకరాలు సాగు చేసే అవకాశం ఉంది.



తుంగభద్రకు సమాంతర వరద కాలువ

తుంగభద్రా నదిలో ఏటా సగటున 100 టిఎంసిల నీరు వృధాగా దిగువకు పోతోంది. నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్టులు లేకపోవడంతో నీరు వృధాగా దిగువకు పోతున్న పరిస్థితి ఉంది. కౌతాళం మండలం మేళిగనూరు వద్ద నుండి ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, కోడుమూరు, పాణ్యం మీదుగా కొత్తపల్లి మండలం వరకు సమాంతర కాల్వను తవ్వితే ఈ ప్రాంతంలో ఉండే చెరువులకు నీటిని మళ్లించవచ్చు. అదనంగా ఈ కాలువ వెంట రిజర్వాయర్లను చేపడితే జిల్లాలో మరింత ఆయకట్టును అభివృద్ధి చేయవచ్చు. ఎపిఎస్ఆర్‌సి సాటిలైట్ సర్వేలొకేషన్ తీసుకుని అనుకూలతను బట్టి మనకు కావల్సిన చోట రిజర్వాయర్ నిర్మించవచ్చు. దీనిపై ప్రభుత్వం చొరవచూపాలి. కర్ణాటక ఆంధ్రసరిహద్దులో తమ్మిగనూరు ఆనకట్టనుంచి పంప్ చేసుకుని కావల్సిన రిజర్వాయర్‌కు నింపుకునే అవకాశం ఉంది. హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి, కెసి కెనాల్‌కు కూడా దీనిని నుంచి వాడుకోవచ్చు. ప్రస్తుతం తుంగభద్రలో సిల్టు పేరుకుపోయి హెచ్ఎల్‌సికి ఇచ్చే నీటి వాటాలో 10 టిఎంసిలు తగ్గిపోయింది. కెసి కెనాల్‌కు ఇచ్చే 10 టిఎంసిలను హెచ్ఎల్‌సికి ఇచ్చే పరిస్థితి ఏర్పడింది.

వేదవతి ప్రాజెక్టు

కరువు కాటకాలకు చిరునామాగా ఉండే ఆలూరు నియోజకవర్గంలో చేపట్టిన ప్రాజెక్టు, వేదవతి నది నుండి గూళ్యం వద్ద ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని తోడి హాలహర్వి, మొలగవల్లి రిజర్వాయర్‌లలోకి నీటిని పంపడం ద్వారా ఈ ప్రాంతంలో 80 వేల ఎకరాలకు సాగునీటిని అందించవచ్చు. ఈ ప్రాజెక్టు కింద హాలహర్వి, హోళగుంద, ఆలూరు, ఆదోని, కౌతాళం, చిప్పగిరి మండలా లకు సాగు, తాగు నీటిని అందించ వచ్చు.

ఈ ప్రాజెక్టుకు కూడా ప్రభుత్వం రూ. 1942 కోట్లతో టెంటర్లు వేసి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులను కొత్త ప్రభుత్వం నిలిపివేయడం ఆందోళన కలిగించే అంశం.

రాయలసీమకు సమృద్ధిగా నీరందాలంటే....

- జి.విశ్వనాథం - రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



రాయలసీమ జిల్లాలకు సమృద్ధిగా నీరంది పూర్తి ఆయకట్టు సాగులోకి రావాలంటే కర్ణాటక రాష్ట్రం పశ్చిమ కనుమలలో శరావతి నదిపై నిర్మించిన లింగనమక్కి డ్యాం నుంచి ఒక టన్నెల్ ఏర్పాటు చేస్తే సాధ్యమవుతుంది. అని రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.విశ్వనాథం తెలిపారు. ఆయన మాటలలో... ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చ నడుపుతున్నాం. కర్నూలు, రాయలసీమ జిల్లాల దుర్భిక్షం దూరం చేయడానికి ఎలాంటి ప్రాజెక్టులు నిర్మిస్తే సాధ్యమవుతుందని ప్రజాశక్తి ప్రతినిధి కోరగా ఆయన ఇలా స్పందించారు. టన్నెల్ ద్వారా తుంగ నదికి కలిపితే గ్రావిటీ ద్వారా తుంగభద్రలలో కలుస్తుంది. ఇది రెండు రాష్ట్రాలకు ఉపయోడపడే ప్రాజెక్టు .టన్నెల్ ఖర్చు తప్పమిగతా పెద్దగా ఖర్చు రాదు. అది రెండు రాష్ట్రాల మధ్య హైలెవల్‌లో చర్చించి అవగాహనతో మాత్రమే సాధ్యమవుతుంది. శివమొగ్గ ప్రాంతం కూడా సాలినా 500 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతుంది. వర్షాధారంపై ఆధారపడిన ఏరియా కాబట్టి ఆప్రాంతానికి కూడా సాగునీటిని ఇచ్చే అవకాశం ఉంది.

కర్ణాటక రాష్ట్రంలో ఏటా 2000 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవుతుంది. దాదాపు 2000 టిఎంసిలు అరేబియా సముద్రంలో కలిసి పోతుంది. మనం లింగనమక్కి డ్యాం దగ్గర టన్నెల్ నిర్మిస్తే దాదాపు 300 టిఎంసిలు రాయలసీమకు ఉపయోగించవచ్చు. కనీసం 200 టిఎంసిలు తెచ్చుకున్నా తుంగభద్రడ్యాం నీటికంటే రెండింతలు అదనంగా నీరు వస్తుంది. అనంతపురం జిల్లాకు పూర్తిగా గ్రావిటీ ద్వారా నీటిని ఇచ్చే అవకాశం ఉంది. రాయలసీమ అన్ని జిల్లాల్లో కొన్ని కాలువలు నిర్మించుకుంటే రాయలసీమ అంతా సశ్యశ్యామలం అవుతుంది. కర్ణాటక రాష్ట్రం నీటి ఆధారిత హైడ్రాలిక్ విద్యుత్తును ఎక్కువగా ఉపయో గిస్తున్నారు. మన రాష్ట్రం సోలార్ పవర్ ఉత్పత్తి చేస్తుంది. కర్ణాటకకు సోలార్‌పవర్ తక్కువ ధరకు సరఫరా చేస్తామని ఒప్పందం చేసుకోవచ్చు. అనంతపురం ఏడాది సరాసరి 550 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు అవుతుంది. కర్నూలు అయితే 650 మిల్లీమీటర్లు ఉంటుంది. కాబట్టి ఎండలు ఎక్కువగా ఉండటం వలన మనం సోలార్ పవర్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒక వేల 200 టిఎంసిలు సాధించుకోగలిగితే ఒక్క అనంత పురం జిల్లాకు 40 నుంచి 50 టిఎంసిలకు పైగా గ్రావిటీ ద్వారా అందించవచ్చు. ఇది చాలా మంచి ప్రాజెక్టు ముఖ్యమంత్రి , కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చర్చించాలి. కేంద్రం నుంచి పర్యావరణశాఖ ఇంకా కొన్ని శాఖల అనుమతులు కావాలి. రెండు రాష్ట్రాలు హైలెవల్ చర్చలు జరగాలి. అప్పుడే సాకారం అవుతుంది.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి ప్రజాశక్తి

ఎం.పి.హఫీజ్‌ఖాన్ , మాజీ ఎమ్మెల్యే ,కర్నూలు



ప్రజల తరుపున వాస్తవాలను వెల్లడించే ప్రజాస్వామ్య వారధిగా ప్రజాశక్తి నిలుస్తోందని కర్నూలు మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అన్నారు. 44వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఆయన మాటల్లో.... నిత్యం ఏ మూలన ఏ అన్యాయం జరిగినా వెంటనే స్పందించి వార్తగా మారుస్తుంది. సమాజంలో జరిగే చీకటి కోణాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొస్తుంది. ప్రజలను చైతన్యం చేసే కరదీపికగా ప్రజాశక్తి పని చేస్తోంది. దౌర్జన్యాలకు, దాడులకు ఏమాత్రం అదరక, బెదరక ప్రజలకు అండగా నిలుస్తుంది. పీడితజాతుల గొంతుగా మారి నినదిస్తుంది. సామాన్యుల కష్ట సుఖాల్లో తోడునీడగా ఉంటుంది. అవినీతి పరుల గుండెల్లో సింహస్వప్నమై నిలిచింది.

1981 నుంచి పాఠకుడిని

డాక్టర్ శంకర్‌శర్మ, సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు



నిజాయితీగా, నిర్భయంగా , రాగద్వేశాలకు అతీతంగా ప్రజలపక్షాన నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించే పత్రిక ప్రజాశక్తి. 1981 దినపత్రికగా వచ్చినప్పటి నుండి పాఠకుడిని. అప్పట్లో మెడికల్ విద్యార్థిగా గోల్డ్‌మెడల్ పొందిన నాది, డాక్టర్ సుధాకర్ ఫొటోలతో ప్రజాశక్తిలో వార్త వచ్చింది. ప్రధానంగా రాష్ట్రంలో అప్పట్లోనే గుర్తింపు పొందిన కర్నూలు మెడికల్ కళాశాలలో వామపక్ష ప్రజాతంత్ర విద్యార్థి సంఘంలో ఉన్నాం. వామపక్షప్రజాతంత్ర ఉద్యమ విస్తరణకు ఆరోజుల్లో మా వంతుకు కృషి చేశాం. పార్టీ వీవ్స్ కోసం పత్రిక ఉన్నట్లు కనబడినా ప్రజల సమస్యలను వెలికితీయడంలో, వాస్తవాల విశ్లేషణ చేయడంలో, ఊహాజనిత వార్తలు లేకుండా వార్తలు ప్రచురించే పత్రిక ప్రజాశక్తి ముందుంది. సంపాదకీయంలో , ప్రపంచ పరిణామాలను వివరిం చడంలో , లోతైన విశ్లేషణలు ఇవ్వడంలో ప్రజాశక్తికి ఏపత్రిక సాటిరాదు. సామా న్యుల సమస్యలను వివరణాత్మకంగా ప్రచురించే పత్రిక ఇతర పేరున్న పత్రికలతో పాటు సమానంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నా. ప్రజలు ఈపత్రికను ఆదరించాలని కోరుతున్నాను. అభివృద్ధికి సేవాదృక్పదంతో సహకరించాలి.

సమాజంలో మీడియా పాత్ర కీలకం



- టిడిపి ఎమ్మెల్సీ బిటి నాయుడు

సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైంది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా నిలుస్తుంది. ప్రజాశక్తి దినపత్రిక ప్రత్యేకంగా ప్రజా సమస్యలను వెలికి తీయడంలో తనదైన పాత్ర పోషిస్తోంది. ప్రజల పక్షంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు
టీచర్స్ డే శుభాకాంక్షలు

VIGNAN E.M HIGH SCHOOL
Recognised By Govt. of A.P Kurnool Dist, Yemmiganur
YEMMIGANUR-518 360, Kurnool (Dt.)
SSC RESULTS - 2023-24
Hearty Congratulations to School Toppers

S.FIZA ARA MARKS: 578/600
P.Md.MUZAMEEL MARKS: 571/600
B. GAYATHRI MARKS: 568/600
B.FARHATHULLA MARKS: 566/600
P. YASWANTH MARKS: 563/600
K.ERFAN MARKS: 543/600
M. AATHIYA MARKS: 530/600
M.SAMPATH MARKS: 522/600
K.MAHI SREE MARKS: 519/600
K.JASWANTH MARKS: 519/600
K.VIJAY MARKS: 518/600
G.PAVANI MARKS: 516/600
M.ASHOK MARKS: 511/600
B.VEERESH KUMAR MARKS: 508/600
K.SAICHARAN MARKS: 507/600
C.PURUSHOTHAM SAI MARKS: 507/600
G.CHARAN MARKS: 504/600
M.VIJAY KUMAR MARKS: 501/600

హాజరైన వారు - 58
ఫస్ట్ క్లాస్ - 41 - సెకెండ్ క్లాస్ - 12
ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మరియు తల్లి దండ్రులకు ఇవే మా కృతజ్ఞతలు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
టి. నిర్మల వసంతకుమారి
హెచ్.ఎం., జడ్.పి.హెచ్.ఎస్.,
బూరాన్‌దొడ్డి గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఎస్. నాగన్న
హెచ్.ఎం., ఎంపిపి మెయిన్ స్కూల్,
కంబదహల్ గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
పి. వెంకటరమణయ్య
హెచ్.ఎం., జడ్.పి.హెచ్.ఎస్.,
కంబదహల్ గ్రామం,
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
SHRI PARIMALA VIDYANIKETAN
MANTRALAYAM
S.S.C. MARCH-2024-RESULTS
శ్రీ సుభుదేంద్రతీర్థులు
గౌరవ డాక్టరేట్ పీఠాధిపతులు
శ్రీ రాఘవేంద్రస్వామి మఠం, మంత్రాలయం
రాజా ఎస్ అప్రమేయచార్
పీఠాధిపతుల పూర్వాశ్రమ కుమారులు
శ్రీ రాజా ఎస్ గిరియాచార్యులు
రాష్ట్రపతి అవార్డు గ్రహీత పండితకేసరి
మహా మహోపాధ్యాయ బిరుదాంకితులు
పీఠాధిపతుల పూర్వాశ్రమ తండ్రి గారు
565/600 555/600 544/600 541/600
537/600 534/600 516/600 496/600
MANAGEMENT & STAFF

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు - రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ నారా లోకేష్ - మానవ వనరుల అభివృద్ధి, ఐ.టీ., ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి
శ్రీ ఎన్. రఘువేంద్రరెడ్డి - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మంత్రాలయం
శ్రీ నరవ రమాకాంత్‌రెడ్డి - టిడిపి రాష్ట్ర రైతువిభాగం అధికార ప్రతినిధి
శ్రీ బసలదొడ్డి ఈరన్న - టిడిపి మండల కన్వీనర్ పెద్దకడుబూరు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద ప్రజల గుండెచప్పుడును వినిపిస్తూ నిజాలను నిర్భయంగా రాస్తున్నప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
హనుమంతు, డీలర్ నరసింహులు, కందనాతి నరసప్ప, కురువ నాగప్ప, మహాదేవ, చౌల నరసప్ప, మధిర చంద్ర, కురువ బీరలింగ, సుకూర్, కురువ నాగరాజు
టిడిపి నాయకులు, చిన్నతుంబళం గ్రామం, పెద్దకడుబూరు మండలం

శ్రీ ఆర్.పురుషోత్తంరెడ్డి - వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి
శ్రీ రాంమోహన్‌రెడ్డి - వైసిపి మండల కన్వీనర్ పెద్దకడుబూరు (మం)
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
బి. నరసప్ప
సర్పంచ్, వైసిపి నాయకులు,
కమ్మలదిన్నె గ్రామం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలు
శ్రీ యన్. రాఘవేంద్ర రెడ్డి - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మంత్రాలయం
శ్రీ యన్. రాఘవేంద్ర రెడ్డి - టిడిపి సీనియర్ నాయకులు మాధవరం గ్రామం, మంత్రాలయం మండలం
సమాజంలో అన్నీ వర్గాల ప్రజా సమస్యలపై ప్రతి అక్షరం ప్రజల పక్షాన నేనున్నానంటూ నిజాలను నిర్భయంగా రాస్తూ దినదినాభివృద్ధి సాధిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి హృదయపూర్వక శుభాకాంక్షలు...
ఉప్పలపాటి అర్జున్
టిడిపి యువ నాయకులు
కొల్మన్‌పేట గ్రామం, కోసిగి మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
కె. సుభానందరావు
స్కూల్ అసిస్టెంట్, మ్యాథ్స్,
జడ్.పి.హెచ్.ఎస్.
సి.బెళగల్ మండలం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
ఇ.డి. సరోజమ్మ
హెచ్.ఎం.,
ఎంపిపి స్పెషల్ స్కూల్,
సి.బెళగల్ (గ్రా) & (మం)

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
victory Our Vision towards your success
నవోదయ - 2024లో 37 సీట్లతో విక్టరి విజయ దుందుభి
29 YEARS ANNIVERSARY
21st Time District Top
స్టేట్ 1st
గత 21 సంవత్సరాలుగా కొనసాగుతున్న విక్టరి విజయాల పరంపర
నవోదయ - 2024లో సీట్లు సాధించిన విక్టరి ఆణిముత్యాలు
నవోదయ ప్రశ్నాపత్రం ఎంత కఠినంగా ఉన్నా, ఎన్ని తప్పులున్న సరే మా విజయాలలో మాత్రం ఎన్నటికీ మార్పు ఉండదని మరోసారి నిరూపించి, రెండు తెలుగు రాష్ట్రాలల్లో ఎవ్వరికి సాధ్యం కాని విజయాలతో మళ్ళీ ప్రభంజనం సృష్టించిన మన ఎమ్మిగనూరు వారి
2024లో అన్ని గురుకుల (APRS, MJPAPBCWRS, APBRAGCET) పాఠశాలల్లో సాధించిన మొత్తం సీట్లు 73
చక్కటి హాస్టల్ వసతి కలదు.
విక్టరి నవోదయ
సైనిక్ స్కూల్ పరీక్షలో రాణించిన మా విద్యార్థులు
విక్టరి నవోదయ, సైనిక్ & గురుకుల కోచింగ్ సెంటర్,
గీతామందిర్ వెనుక, ఎమ్మిగనూరు.
వివరాలకు: డైరెక్టర్:
సెల్ : 9885490996, 9494442511

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
టి. నారాయణ
హెచ్.ఎం., ఎంపిపి ఓల్డ్ స్కూల్,
సంగాల గ్రామం,
సి.బెళగల్ మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
డి. సునీల్ రాజు
హెచ్.ఎం., జడ్.పి.హెచ్.ఎస్.,
సంగాల గ్రామం,
సి.బెళగల్ మండలం.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు
GENIUS GLOBAL INSTITUTIONS
కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే జూనియర్ ఇంటర్ ఫలితాలలో సంచలన ఫలితాలు సాధించిన మా కళాశాల ఆణిముత్యాలు
సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు
చక్కటి హాస్టల్ వసతి కలదు
Your DREAM Our MISSION
Exclusively For IPE EAPCET NEET JEE
Admissions OPEN
Courses Offered M.P.C & Bi.P.C
Genius 40 M.P.C + IIT-JEE Exclusively for Engineering Aspirants
Bi.P.C + NEET Genius 40 Exclusively for Medical Aspirants
Global 60 IPE + EAPCET, ICAR, K-CET
GENIUS GLOBAL JUNIOR COLLEGE
Together we create your future
COLLEGE CODE 10206
Gurujala Gangadhar Reddy MCA Chairman GENIUS GLOBAL INSTITUTIONS
9059007109 Gandhi Nagar, YEMMIGANUR - 518360, Kurnool Dist., A.P.